File Copy
Dept. of Information and
Public Relations, Hyd. A. P

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL.

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

గోలకొండపత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	„ 14-00
3 నెలలకు	„ 7-00
విడిశాపీ	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

సంపుటి 18 సంచిక 218 | హైద్రాబాదు గురువారం 19 ఆగస్టు 1965 4 పేజీలు 7 పైసలు | స్థాపితం: 1926 రి. నెం. H 92

100079

దొంగబంగారం చేరవేతలో ఎం. పి. కారు

న్యూఢిల్లీ, ఆగస్టు 18

ఒక పార్లమెంటుసభ్యునిపేర రిజిష్టరయి ఉన్నకారు దొంగబంగారాన్ని రవాణాచేయడంలో వాడుతుండగా బొంబాయిలో పట్టుబడిందని ఈ విషయమై దర్యాప్తు జరుగుతున్నదని ఆర్థికశాఖ ఉపమంత్రి రామేశ్వర పాపాలా నేడు రాజ్యసభలో ఒకప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు.

గతఏప్రిల్ 2వ తేదీన బొంబాయిలోని ఒక ప్లాట్‌లో 1050 తులాల దొంగబంగారం పట్టుబడినది. దీనిలో ఒక మోటారుడ్రయివర్ నివసిస్తున్నాడు. ఆతను ఒక ఎం. పి. పేరగల కారును ఈ బంగారాన్ని చేరవేయడంలో వాడాడు. ఈ ఎం. పి. పేరు ఎన్. పి. పెరా.

ఢిల్లీకి చర్చలకు రానక్కర లేదని భుట్టోకు వర్తమానం

కచ్ వ్యవహారం నేరుగా ట్రిబ్యునల్‌కు నివేదించ వచ్చునని భారత ప్రభుత్వ వైఖరి

రాజ్యాంగ సవరణకు మారుగా ఉత్తమసంప్రదాయాల సృష్టి

కాంగ్రెసు సభ్యులు శ్రీఅయ్యపురెడ్డి సూచన

హైదరాబాదు, ఆగస్టు 18

పార్లమెంటు, శాసనసభల సభ్యుల అధికారాలు, హక్కులు, యితర రక్షణలపై, న్యాయస్థానాలకు ఉన్న హక్కులను తొలగించుటకు వీలుగా, భారత రాజ్యాంగాన్ని సవరించాలని ఒక కాంగ్రెసు సభ్యుడు, ఒకస్వతంత్ర సభ్యుడు కలిసి ప్రతిపాదించిన తీర్మానంపై శాసనసభలో చర్చ నేడుకూడా జరిగింది.

ఈ చర్చ రేపు కూడా కొనసాగుతుంది.

శాసనసభకు, న్యాయస్థానానికి యెట్టి వ్యతిరేకతా లేదని ప్రాథమిక సత్యాలకు లోబడి అన్ని హక్కులు, రక్షణలు అమలు జరగాలని స్వతంత్ర పార్టీ సభ్యులు శ్రీరామదాసు, బారావు దేశపాండే అన్నారు.

శాసనసభా హక్కులకు భంగము గలిగిన సందర్భాలలో అంతిమ నిర్ణయం చేసే అధికారం శాసనసభలకే వుండాలన్న అభిప్రాయాన్ని కాంగ్రెసు సభ్యులు శ్రీ పి. దశరథరామరెడ్డి, కమ్యూనిస్టు సభ్యులు ఎ. సర్వేశ్వరరావు వెలిబుచ్చారు.

మరది ఫెడరల్ రాజ్యాంగ వ్యవస్థకనుక ఈ విధంగా రాజ్యాంగాన్ని సవరిస్తే కొన్ని యిబ్బందులు వస్తాయని కాంగ్రెసు సభ్యులు శ్రీ అయ్యపురెడ్డి అన్నారు. రాజ్యాంగాన్ని తీర్మానం ప్రకారం సవరించినా, రాజ్యాంగాన్ని నిర్వచించేదిసుప్రీంకోర్టుగదా అన్నారు. రాజ్యాంగ సవరణ ప్రతిపాదన మాని, గౌరవప్రదమైన సంప్రదాయాల్ని సృష్టించటం ఉచితమని శ్రీ అయ్యపురెడ్డి సూచించారు.

సభా హక్కులకు, మర్యాదకు భంగం గలిగిందని సభాపతి భావిస్తే, ఆ విషయాన్ని ఉన్నత న్యాయ స్థానము దృష్టికి తెచ్చి, న్యాయస్థానపు సూచనల ప్రకారం వర్తించటం ఉచితమని, అటువంటప్పుడు, న్యాయస్థానం సభా చర్యను ప్రశ్నించే వీలుండదని అవిధముగా రాజ్యాంగాన్ని సవరిస్తే బాగుంటుందని కాంగ్రెసు సభ్యులు డాక్టర్ చలపతిరావు సూచించారు.

నాల్గవ ప్రణాళిక ముసాయిదా

పార్లమెంటు శీతకాల సమావేశములో చర్చకు వచ్చే అవకాశం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

జాతీయాభివృద్ధి సంస్థలు వారు నెట్టెంబరు 5, 6 తారీఖులలో సమావేశమైన తదుపరి ప్లానింగ్ కమిషన్ రు. 21,500 కోట్లు కాల్పనికంగా కేటాయింప నిశ్చయించబడ్డ నాల్గవ ప్రణాళిక ముసాయిదాను నిరవధికంగా పరిశీలిస్తారు.

పార్లమెంటు చలికాల సమావేశమునకు ఈ ముసాయిదా అందగలదు.

ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ ఈ విషయమును పార్లమెంటు రెండుసభలలో వెల్లడిచేశారు. నాల్గవ ప్రణాళిక ముసాయిదాను చర్చించుటకు యితరులతో గూడ పార్లమెంటులోని గ్రూపుల నాయకులను కూడా ఆహ్వానిస్తానని ప్రధాన మంత్రి ఉద్దేశ్యపడినట్లుగా కూడ ఆయన వెల్లడిచేశారు. ఈ ముసాయిదాను బహిరంగ పరచుటకుపూర్వము తదుపరికూడా ఈ సంఘము కొన్ని దఫాలు సమావేశమగునని వీరు వెల్లడిచేశారు.

పాకిస్తానీ విధ్వంసకుల దాడుల్ని నిలిపించాలి

అయూబ్‌ఖాన్‌కు వినోబాభావే విజ్ఞప్తి

నాగపూర్, ఆగస్టు 18

కాశ్మీర్‌లోని యుద్ధవిరమణరేఖను దాటించి సాయుధ దుండగీండ్రను పంపించే కార్యక్రమాన్ని నిలిపించి వేయాల్సిందిగా ఆచార్యవినోబాభావే పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌కు విజ్ఞప్తి చేశారు. కచ్‌లో ఒప్పందము కుదరగానే కాశ్మీర్‌లో గొడవ తెచ్చిపెట్టడంపట్ల ఆచార్యభావే విమర్శించారు.

గత శనివారంనాడు మహారాష్ట్రలోని పర్భణిజిల్లాలో హింగోలీ గ్రామంలు ప్రార్థనానంతర సమావేశంలో మాట్లాడుతూ పరోదయ నాయకుడు శ్రీ వినోబాభావే "నా విలువు అయూబ్‌ఖాన్ చెవులకు వినిపించేట్లయితే నా వ్యక్తిగత పట్టాల్సిందిగా ఆయనను కోరుతున్నాను. ముస్లింల మత గ్రంథం ఖురాన్‌లోకూడా ఓపిక సహనము ప్రబోధింపబడ్డాయి." అన్నారు. కాశ్మీర్‌లో ప్రస్తుత పరిస్థితిని ప్రస్తావించి వినోబాభావే ఇచ్చివుమ్మలోనే పద్ధతిపై ఉభయదేశాలూ సమాలోచనలకు పూనుకొని సమస్య పరిష్కరించుకోవాలన్నారు. అయూబ్‌ఖాన్ పైనికుడు. నిర్మొగమాటుగలవాడుఆయన సహేతుకంగానే ఉంటాడుఅని వినోబాభావే ఆశించారు

ఇండియా-పాకిస్తాన్‌లుకలిసి కామన్ మార్కెట్‌కు కృషి చేయాలని కూడా ఆయన సూచించారు.

ఈ సెషన్‌లోనే అధికార భాషా చట్టం సవరణ బిల్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 18

స్వర్గీయ శ్రీజవహర్లాల్ హామీలను ఆధారపరచుకొని 1963 అధికార భాషా చట్టానికి సవరణ బిల్లును ప్రస్తుత పార్లమెంటు సమావేశంలోనే ప్రతిపాదించడానికి కేంద్రం నిర్ణయించినట్లు నేడు లోక్‌సభలో వాగ్దానపూర్వకంగా జవాబిస్తూ హోంశాఖలో శ్రీ సైనుఖలాల్ హాథీ వెల్లడించారు.

ఢిల్లీ న్యూస్‌లకు అదనపు అలవెన్సులు

మహారాష్ట్ర ప్రభుత్వం మంజూరు

బొంబాయి, ఆగస్టు 18

మహారాష్ట్రలోని వివిధ జిల్లాలలో నిర్వహించబడి ఉన్న రాజకీయ డిస్పాచ్‌లకు (కేంద్ర ప్రభుత్వము నుండి ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల నుండి వచ్చిన ఉత్తర్వుల ననుసరించినిర్వహింపబడిన వారు) మహారాష్ట్ర ప్రభుత్వము అదనపు అలవెన్సుల్ని మంజూరు చేసింది. ఇలా అదనపు అలవెన్సులిచ్చిన రాష్ట్రం మహారాష్ట్ర ఒక్కటేనని హోంమంత్రి శ్రీ డి. ఎస్ దేశాయి తెలిపారు మహారాష్ట్ర జైళ్ళలో 188 డిస్పాచ్‌లున్నారు. వారిలో 95 మంది కేంద్రం ఉత్తరులపై నిర్వహింపబడ్డారు. ఈ అదనపు అలవెన్సులకయి మహారాష్ట్ర ప్రభుత్వానికి లక్ష రూపాయలు అదనపు వ్యయము ఉండగలదట.



రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి ఈనెల 17 వ తేదీన శాసనసభలో క్యుములేటివ్ టైమ్‌డిపాజిట్ స్కీము ప్రచారాన్నిచేశారు.

ఆగస్టు 27నుండి విద్యుచ్ఛక్తి పి.డబ్ల్యు.డి. కార్మికుల సమ్మె

హైదరాబాద్, ఆగస్టు 18

రాష్ట్రంలోని విద్యుచ్ఛక్తి శాఖలో పనిచేసే కార్మికులు, హైదరాబాదు నగర వాటర్‌వర్క్సులో పనిచేసే కార్మికులు, హైదరాబాదులోను, విజయవాడ, వర్ధమన్నపేటశానగరములోనూ ఉన్న పబ్లిక్‌వర్క్సు శాఖానాలలో పనిచేసే కార్మికులు ఆగస్టు 27వ తేదీనుండి సమ్మె చేస్తారు. ఈకార్మికుల సంఘాలను నడుపుతున్న కార్మికులు ఈవిషయాన్ని పత్రికా ప్రతినిధులకు తెలియచేశారు.

కార్మికుల కోర్కెలలో ప్రధానమైనవి: కరువు భత్యంగా ఇస్తున్న పొమ్ములో మారింట 80 వంతుల పొమ్మును మూలవేతనంలో కలపాలి. ఇలాకలిపి నాన్‌గజిటెడ్ ఉద్యోగులకిచ్చినట్లే 1-11-61వ తేదీనుండి లెక్కచేసి కార్మికులకు వేతనాలు ఇవ్వాలి ఆనాటినుండే ఐదు రూపాయల కరువు భత్యాన్ని కూడా ఇవ్వాలి.

స్థానిక కార్మిక సంఘాల నాయకులు శ్రీ బి. యస్. మహాదేవసింగ్ మారింట 90 మంది కార్మికులు సమ్మెలో చేరకూడన్నారు. ఈకార్మికులు గత సంవత్సరం వారంపాటు సమ్మెచేసి విరమించారు.

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి కార్మికుల సంఘ కార్యదర్శికూడా ప్రతికా ప్రతినిధుల సమావేశములో పాల్గొన్నారు. ఈయూనియన్‌లో పదహారు వేలమంది కార్మికులున్నారు.

సంప్రదింపులద్వారా పరిష్కరించుటకు చేసిన ప్రయత్నాలు విఫలమైనవని, సమ్మెచేయక గత్యంతరంలేదని శ్రీ మహాదేవ్‌సింగ్ అన్నారు. కార్మికుల కోర్కెల విచారణకు ఒక కమిటీనివేసి లేక ఉభయపక్షాలకుఅంగీకార యోగ్యమైన మధ్యవర్తికి నివేదించి తమకు సమ్మతమే నన్నారు.

సెక్షనల్ క్లర్క్ యూనియన్ కాంగ్రెసు ముఖ్య నాయకులలో ఒకరైన శ్రీ జి. వెంకటస్వామి, రామగుండము, పెద్దపల్లి, నిరిపూరు, కరీంనగర్, మల్లేపల్లి కేంద్రాల్లో పనిచేస్తున్న మూడువేల మంది విద్యుచ్ఛక్తి కార్మికులు సమ్మెలో చేరకూడన్నారు. ఈసంస్థ అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి సమ్మెను వ్యతిరేకిస్తున్నారు

.....

ధర్మసాగరం, మహేశ్వరం సంఘటనలు

హైకోర్టు జడ్జిచే విచారణ

చేయించాలని నలుగురు కమ్యూనిస్టు ఎం. ఎల్. ఏ. ల ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 18

వరంగల్ జిల్లా ధర్మసాగరంలో కమ్యూనిస్టుపార్టీ కార్యాలయములో మందుగుండు సామగ్రి పేలుడు సంఘటనను గురించి, మహేశ్వరం గ్రామములో దొమ్మిని గురించి విచారణ జరిపించేందుకు ఒక హైకోర్టు న్యాయమూర్తిని నియమించాలన్నదిగా నేడు నలుగురు కమ్యూనిస్టు శాసన సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి ఒక సంయుక్త ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

ఈ రెండు సంఘటనల్లో మా కమ్యూనిస్టులే నష్టపోయినట్లు వారు పేర్కొన్నారు.

సంయుక్త ప్రకటనమీద శ్రీమతి అరుట్ల కమలాదేవి, శ్రీ ఎస్. గిరిప్రసాద్, శ్రీ సి. సత్యనారాయణ, శ్రీ ఎస్. మోహనరావు సంతకాలు చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గం పనుపున ఈ నలుగురూ ఆగస్టు 11వ ధర్మసాగరం, మహేశ్వరం గ్రామాలకు వెళ్ళి ధర్యాప్తుచేసి వచ్చారు

ఇప్పటికి వరదలవల్ల 2.8 కోట్లు నష్టం

ఈయేటి పరిస్థితిపై లోకసభలో డా॥ కె. ఎల్. రావు వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 18

అస్సాం, బిహార్, మధ్య ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, పంజాబ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో సంభవించిన వరదలవల్ల అతివృష్టివల్ల 68 గురు చనిపోయారనీ 11 పశువులు నష్టమైనాయనీ ఇప్పటికి ఈ వరదల వల్ల జరిగిన నష్టము 2.8 కోట్లు ఉంటుందని ప్రాథమిక అంచనాలవల్ల తెలుస్తున్నదనీ నేడు లోకసభలో కేంద్ర ఇరిగేషన్‌మంత్రి డా॥ కె.ఎల్. రావు తెలియ జరిచారు.

ఇంకా వర్షాకాలము మరో ఆరు వారాలపాటు ఉన్నట్లుఆయనచెప్పారు ఈ యేడాది అస్సాం, ఎగువ బిహారులలో వరదలు చాలా తీవ్రస్థాయిలో ఉన్నాయని ఆయన ప్రస్తావించారు.

బాటమల్లు అగ్నిప్రమాద బాధితులకు సహాయం

ప్రధాని, సరోజినీనాయిడు, రెడ్‌క్రాస్ సంఘాలభూరివిరాళాలు

శ్రీనగర్, ఆగస్టు 18

శ్రీనగర్ సమీపాన బాటమల్లు అనుచోట ఆగస్టు 14న జరిగిన అగ్నిప్రమాదములో నష్టపడిన వారికి సహాయముగా భారత సర్వసేనాని జవరలు దాదాపు రూ. 1001 విరాళముగా ఇచ్చారు. ప్రధాని సహాయనిధి నుండి రూ. 50 వేలు కాశ్మీర్ ముఖ్యమంత్రి సాదిఖుకు పంపబడ్డాయి. భారత రెడ్‌క్రాస్ సంస్థకూడా అగ్నిప్రమాద బాధితులకై ఒక విమానము నిండాఔషధసహాయక సామగ్రిపంపింది.

నిరుద్యోగ నివారణకు గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి

"గ్రామవాణి" పత్రిక ఆవిష్కరణ సభలో శ్రీ ఢేబర్ ప్రభృతుల ప్రసంగాలు

హైదరాబాదు, ఆగస్టు 18

అణుయుద్ధ ప్రమాదమున్న ఈకరువులో కార్మిక సమస్యల పరిష్కారం దృష్ట్యా గ్రామీణ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి కృషిని కొనసాగించుట అవసరమని ఖాదీ గ్రామీణ పరిశ్రమల సంస్థ అధ్యక్షులు శ్రీ యు. యన్. ఢేబర్ "గ్రామవాణి" పత్రిక తొలి సంచికను నేడు ఆవిష్కరిస్తూ చెప్పారు. ఈ మాస పత్రికను రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల సంస్థ ప్రచురిస్తున్నది.

శ్రీ ఢేబర్ పత్రికాధిపతులు అమలు జరిగినపిదపకూడా, తొలుతఉన్న ఈనిరుద్యోగులసంఖ్య నేటికి రెండురెట్లకు పెరిగిందన్నారు. వీరందరకూ ఉపాధి కల్పించుటకు, గ్రామీణప్రాంతములో చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి అవసరమన్నారు.

ప్రజలను విజ్ఞానవంతుల చేయాలన్న గాంధీజీసూక్తిని నేటి రాజకీయవేత్తలు మరచారన్నారు. కార్యాచరణలేని విజ్ఞానము తప్పుదారి పట్టించుతుందని చెబుతూ, పాట్నా, కలకత్తా, హైదరాబాదు నగరాలలో ఈ మధ్య జరిగిన విద్యార్థి సమ్మెలకు ఉదహరించారు.

దేశ ఆర్థికవ్యవస్థలో వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యతఉన్నదికనుక, ఖాదీ-గ్రామీణపరిశ్రమల అవసరము ఎంతైనాఉన్నదని శ్రీఢేబర్ అన్నారు. వీటికి, భారీపరిశ్రమలకు మధ్య వైరుధ్యము లేదన్నారు

గాంధీజీ ఎక్కువకాలాన్ని ఆంధ్రప్రదేశ్‌లో గడిపారుగనుక, వారి గౌరవార్థం 1969 లో శతజయంతిఉత్సవం జరిగేవాటికి, రాష్ట్రజనాభాలో ప్రతి ఒక్కరు కనీసము ఒక్క రూపాయి చొప్పున వైఖాదీకయినా తయారుచేయాలని శ్రీఢేబర్ విజ్ఞప్తిచేశారు. నాల్గు కోట్ల ప్రజలున్న ఈరాష్ట్రంలో ఇప్పుడే రెండుకోట్ల రూపాయల విలువైన ఖాదీ ఉత్పత్తి అవుతుందికనుక, పైలక్ష్యాన్ని సాధించటం అంత కష్టంకాదన్నారు.

సభకు అధ్యక్షతవహించిన శ్రీరామానందతీర్థ ప్రసంగిస్తూ, గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి పట్టణప్రాంతాల అభివృద్ధికి దారితీస్తుందన్నారు. గ్రామీణ పరిశ్రమలలో అధునాతన ఉత్పత్తిపద్ధతులకు ప్రవేశపెట్టాలన్నారు.

ఖాదీ ఉత్పత్తిలో పాల్గొంటూదాన్ని ప్రచారంచేసే నిస్స్వార్థ సేవకులు రాష్ట్రంలో అనేకులున్నారని, రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షులు శ్రీమన్నారెడ్డి గారన్నారు. ఖాదీగ్రామీణ పరిశ్రమల బోర్డుధోరణి వృథాఅవుతున్నాయన్న వాదాన్ని ప్రస్తావించి, కాంగ్రెసుఅధ్యక్షులు అన్నిరంగాలలోనూ నిధులు వృథాఅవుతున్నాయనీ, మంచి జరుగుతున్నపుడు ఇట్టివన్నీ పాటి చనవవరంలేదని అన్నారు.

దేశం అభివృద్ధిని సాధించి, వ్యవసాయంమీద జనాభాఒత్తిడిమాత్రము తగ్గిలేదని, రాష్ట్ర ఖాదీ-గ్రామీణ పరిశ్రమలబోర్డు అధ్యక్షులు శ్రీభగవంతరావు స్వాగతోపన్యాసంలో చెప్పారు. వ్యవసాయం దెబ్బతినకుండానే, వ్యవసాయకూలీలలో నూరింట 40 మందిని ఇతర పరిశ్రమలకు తరలించవచ్చునని అన్నారు వెంటనే దేశంలో గ్రామీణ పరిశ్రమల నెన్నిటినో పెట్టవలసిఉన్నదని వీరు సూచించారు.

గమనిక

నేడు కృష్ణాష్టమి సందర్భంగా మా కార్యాలయానికి సెలవు. కావున రేపటి పత్రిక వెలువడదని పాఠకులు గమనింప ప్రార్థన.

మేనేజర్

జూన్ ఆఖరిలోగా 21.61 కోట్ల రూ.ల గుప్తధనం వెల్లడి

రాజ్యసభలో శ్రీ టి. టి. కె ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 18

31 జూన్ 1965 వరకు మొత్తం 2 (2 వ్యక్తులచే 21.61 కోట్లరూపాయల గుప్తధనం లెక్కలు స్వచ్ఛందంగా వెల్లడించబడినవాయని నేడు రాజ్యసభలో ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రకటించారు.

మిగిలి గుప్తధనాన్ని వెలికితీయడానికి ప్రభుత్వం పలాటివర్తమానాలు తీసుకోవలచుకొంటోందో ఆర్థికమంత్రి చెప్పలేదు. శ్రీ యమ్. యన్. గోవిందన్ నాయర్ ఇంకా ఇతర ఆరుగురు సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆర్థికమంత్రి ప్రభుత్వము ఈ అంశంపట్ల తీవ్రంగా ఆలోచిస్తున్నదని చెప్పారు.

.....

వర్తమానసంవత్సర ఎగుమతి లక్ష్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

వివిధ వ్యవసాయసరుకుల కొరత వల్ల వర్తమాన ఆర్థికసంవత్సరంలో ఎగుమతుల లక్ష్యాన్ని రు 876 కోట్ల నుండి రు 860 కోట్లకు వాణిజ్య బోర్డు తగ్గించింది.

నాల్గవప్రణాళిక మొత్తానికి ఎగుమతిలక్ష్యం రు. 5100 కోట్లకు మించబోదని నిన్నటిసమావేశంలో బోర్డు అభిప్రాయపడుతున్నది.

కచ్ ఒప్పందానికి లోకసభ ఆమోదం

జనసంఘ, సంయుక్త సోషలిస్టు పార్టీల వాకౌట్

న్యూఢిల్లీ, ఆగస్టు 18

కాశ్మీర్‌లో పాకిస్తాన్ దాడులు పెరిగిపోయిన ఈ పరిస్థితులలో ఇండియా-పాకిస్తాన్ సంబంధాలు మరింత క్షీణించినవి కాబట్టి ఆగస్టు 20 న ఉద్దేశించబడిన కచ్ ఒప్పందపు ఇండో-పాక్ విదేశాంగమంత్రుల సమావేశంవల్ల ఫలితం ఉండబోదు గనుక ఢిల్లీకి రానక్కరలేదని భారత విదేశాంగమంత్రి నిన్న పాక్ విదేశాంగ మంత్రి భుట్టోకు వర్తమానం పంపారు.

ఈవిదేశాంగమంత్రులసమావేశం విఫలమైనట్లే భావించి, కచ్ సమస్యను నేరుగా ట్రిబ్యునల్‌కే నివేదించవచ్చునని కూడ భారతప్రభుత్వం తెలియజేసినట్లు తెలుస్తున్నది.

ఇండో-పాక్ విదేశాంగ మంత్రుల ఆగస్టు 20 సమావేశం జరగదని నేడు లోకసభలో ప్రధాని శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి తెలుపగా హర్షధ్వనులు ప్రతిధ్వనించాయి. అయితే కచ్ ఒప్పందాన్ని భారత ప్రభుత్వం వదలదనీ దాని పరతులనుండి వైదొలగబోదనీ అలా వైదొలగడం మర్యాదకాదు, అభిలషణీయమూ కాదనీ శ్రీ శాస్త్రి వివరించారు.

కచ్ ఒప్పందం వేరే వ్యవహారమనీ దాన్ని కాశ్మీరుతో కలియకలుపరాదనీ ప్రధాని పేర్కొన్నారు. కచ్ ఒప్పందాన్ని ఆయన దేశ పరిస్థితుల దృష్ట్యా అంతర్జాతీయ వ్యవహారాల దృష్ట్యా మనకు మంచిదని అభివర్ణించారు.

లోకసభలో రెండు దినాల తీవ్ర చర్చకు జవాబిస్తూ నేడు శ్రీ శాస్త్రి కచ్ ఒప్పందాన్ని సమర్థిస్తున్నప్పుడు ప్రతిపక్షాలవారు పలుసార్లు ఆక్షేపణలు చేశారు. డింగ్-సుతైప్రాంతంలో పాకిస్తానీ గస్తీ ఒప్పుకున్న విషయాన్ని ఆయన జలపరుస్తుండగా ప్రతిపక్షాలవారు కొంత గందర్గోళ పరిస్థితి సృష్టించారు.

ప్రధాని శ్రీ శాస్త్రి జవాబుప్రసంగము అనంతరం లోకసభలో కచ్ ఒప్పందం ఖారీ మెజారిటీతో సమ్మతించబడింది. కచ్ ఒప్పందం ఆమోదాన్ని లోకే ప్రతిపాదనను శ్రీ జి.ఎల్. ఓజా (కాం) తెచ్చారు. దీనికి అనుకూలముగా 289 ఓట్లు, వ్యతిరేకముగా 28 ఓట్లు వచ్చాయి. 28మంది కమ్యూనిస్టు నాయకుడు శ్రీ హెచ్. ఎన్. ముఖర్జీతో సహా- ఓటింగ్‌లో పాల్గొలేదు. జనసంఘ, సంయుక్తసోషలిస్టు పార్టీల సభ్యులు "సిగ్గు సిగ్గు" అంటూ నినాదాలుచేసి వాకౌట్ జరిపారు. వారితోపాటుస్వతంత్రసభ్యుడు శ్రీ యశపాల్ సింగ్ కూడా వెళ్ళిపోయారు.

ప్రధాని శ్రీ శాస్త్రి కచ్-సింధు ప్రదేశాల మధ్య సరిహద్దులు నిర్ధారింపబడే ఉన్నాయంటూ ఇప్పుడు ఆ సరిహద్దులు ఎలా ఉన్నాయన్న విషయములో ఇండియా-పాకిస్తాన్‌ల అభిప్రాయాలు వేర్వేరవుతున్నాయనీ ఎవరి పాక్షాభిప్రాయాలు వారికున్నాయనీ వాటిని ట్రిబ్యునల్ ముందుంచుతారనీ వివరించారు. కాబట్టి ట్రిబ్యునల్ కొత్తగా సరిహద్దుల్ని నిర్ధారించదు. మనవాదం రైటా, పాకిస్తాన్ వాదం రైటా అని మాత్రమే నిర్ధారిస్తుందని శ్రీ శాస్త్రి ప్రస్తావించారు.

ఢిల్లీ చర్చలకు రావద్దని భుట్టోకు నిన్న వర్తమానం పంపినప్పుడు భారత ప్రభుత్వం ఇందుకు కాశ్మీరు పరిస్థితి కారణమని అధికారికంగా ఎట్టి విధంగానూ పేర్కొనలేదనీ, ప్రస్తుతం ఉభయ దేశాల మధ్య సంబంధాలు క్షీణించి ఉండడం మాత్రమే కారణముగా చూపినట్లు తెలుస్తున్నది. ఉభయ దేశాల వైఖరులూ తేటతెల్లమే కాబట్టి విదేశాంగ మంత్రులు సమావేశమై కూడా ప్రయోజనం ఉండదనే భావంతో భారతప్రభుత్వం ఈ వర్తమాన తీసుకున్నట్లు అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు. పాకిస్తాన్ ఇందుకు విరుద్ధ వ్యాఖ్యానాలు చేసే అవకాశం లేకపోలేదని కూడా ముందుగా నే భావించబడుతున్నది. కాని నేడు లోకసభలో ప్రధాని శ్రీ శాస్త్రి కచ్ ఒప్పందాన్ని గురించి చేసిన ప్రకటన ఆ ఒప్పందాన్ని లోకసభ ఆమోదించడమూ భారత ప్రభుత్వ వైఖరి ఏమీ మారలేదనడానికి నిదర్శనాలని తెలువబడుతున్నది.

పాక్ ప్రభుత్వ అంగీకారం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

కచ్ సరిహద్దు వివాదాన్ని ట్రిబ్యునల్‌కు నివేదించడానికి పాకిస్తాన్ అంగీకరించినదని రేడియో పాకిస్తాను నేటి సాయంత్రముప్రకటించింది.

పర్దార్ స్వర్ణసింగ్‌కు పాక్ విదేశాంగ మంత్రి పంపిన సమాధానంలో తమకు వేరే మార్గం లేనందున ఒప్పందములో సూచింపబడినవిధంగా ట్రిబ్యునల్‌కు ఈ వివాదాన్ని నివేదించుటకు తాము సిద్ధమేనని తెలిపారని పాక్ రేడియో ప్రకటించింది.

.....

కాశ్మీర్ సరిహద్దు గ్రామాలలో కర్ఫ్యూ

జమ్మూ, ఆగస్టు 18

కాశ్మీర్ యుద్ధవిరమణ రేఖ వెంట గల జమ్మూ మరియు కాథువాజిల్లాలోని 15 వందల సరిహద్దుగ్రామాలలో సాయంత్రంనుండి ఉదయంవరకు కర్ఫ్యూ విధించబడింది. పాకిస్తానీ కవ్వింపుల్ని నిరోధించడానికి ప్రభుత్వం ఈ చర్య తీసుకొన్నది.

.....

వియత్నాంకు అదనపు ఆస్ట్రేలియన్ సైనిక దళాలు

కాన్బెరా, ఆగస్టు 18

వియత్నాంకు ఆస్ట్రేలియా తన అదనపు సైనికబలాలను పంపిస్తున్నదని నేడు ఇక్కడ ప్రధానమంత్రి సర్ రాబర్టుమెంజీస్ ప్రకటించారు.

తమ జాతీయ సర్వీసు సైనికబలాలనుకూడా హెచ్చిస్తున్నామనీ ఆయన ప్రతినిధులసభలో వెల్లడించారు.

ఆస్ట్రేలియా పంపించే ఈఅదనపు సైనికదళాలు ప్రస్తుతం దక్షిణవియత్నాంలోవున్న ఆస్ట్రేలియన్ దళాలను హెచ్చించగలవు.

భుట్టో ప్రయాణం వాయిదా

కరాచీ, ఆగస్టు 18

కచ్ ఒప్పందంపై సంప్రదింపులు జరపడానికి రేపు ఢిల్లీకిరావలసిన పాకిస్తాన్ విదేశాంగమంత్రి జుల్ఫికర్ అలీ భుట్టో తమ ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారని పాక్ ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు.

ఒలింపిక్ పెన్స్ మిక్కిలి పొగడైనవి. దృఢమైనవి. విశేషమైనవసదుపాయాలు కలవు. సుఖముగా వ్రాయును.
వెల: రు. 2/65 పై.
సోల్ డిస్ట్రిబ్యూటర్స్:
జి. సెన్ అండ్ కం.
58/59 కుర్లా-అంధేరిరోడ్, బాంబే-50 ఎ. ఎస్. అన్ని ముఖ్యపట్టణాల్లో లభించును.

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత నైనా మీ కెట్టి కారణమువల్ల నైన స్త్రీ పురుష సంబంధము లైన గుప్త రోగములు వచ్చిన యెడల 42 సం॥లు అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ చౌహాన్ (GOVT REGD) గారిని సంప్రదించిన క్రొత్త యవ్వనమును, పుష్టిని పొందగలరు. మీ కెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్స జరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును. సంప్రదించు వేళలు: ఉదయం గం॥ 9 నుండి రాత్రి 9

కుల్దీప్ మెడికల్ హాల్
(1947 స్థాపితము) నాంపల్లి, పబ్లిక్ గార్డెన్ రోడ్, హైదరాబాద్.

గ్రామోద్యోగుల రాజీనామాపై రెవిన్యూ మంత్రి ప్రకటన

శాసన సభలో ప్రశ్నోత్తరాలు

హైదరాబాదు, ఆగస్టు 18

రాయలసీమ గ్రామోద్యోగులు రాజీనామా చేశారని నిన్న శాసన సభలో రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తెలియజేశారు.

గ్రామోద్యోగుల కోర్కెలను వివరిస్తూ వంశ పారంపర్యంగా ఉద్యోగం వచ్చే అనవాయితీ రాజ్యాంగానికి విరుద్ధమనీ సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన తరువాత తమభవితవ్యాన్ని గూర్చి రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి దర్శ తీసుకోలేదనీ ఉద్యోగులు ఆరోపిస్తున్నారనీ ఈనెల 7వ తేదీ నుండి గ్రామోద్యోగుల సంఘం సూచనల మేరకు రాజీనామాలు నిస్తున్నారని మంత్రి వివరించారు. రాయలసీమ గ్రామోద్యోగుల సంఘం, గ్రామోద్యోగుల సంఘాలతో సంప్రతించి ఉన్నిత్తన్ కమిటీ రిపోర్టుపై ప్రభుత్వము ఒక నిర్ణయానికి వచ్చిందని చెప్పారు. సుప్రీంకోర్టు జడ్జిమెంటు దృష్ట్యా గ్రామోద్యోగుల చట్టానికి రూల్సుకు తగిన సవరణలను చేర్చాలని ప్రభుత్వం శీఘ్రంగా యోచిస్తున్నదని మంత్రి తెప్పారు.

శ్రీ వేమయ్య ప్రశ్నకు సమాధానమిస్తూ హోంమంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ వరంగల్ జిల్లా నరసంపేట గ్రామంలో 2-4-65 తేదీన కొట్లాట జరిగిందని, ఈనందర్భంలో 19 మందిని అరెస్టు చేసి కేసుపెట్టారని చెప్పారు.

కరీంనగర్ జిల్లా వేములవాడ సమితి చెందిన సిద్దారెడ్డి అనే ఉద్యోగి 9 వేల రూపాయలతో పరారయినాడని ఇంతవరకు దొరకలేదని ప్రభుత్వం ఈ విషయంలో తగుచర్యలుతీసుకుంటున్నదని పంచాయతీ రాజ్ మంత్రి, శ్రీ సి. డి. నాయుడు తదితరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు భూముల అభివృద్ధికి తరువాత డబ్బు చెల్లించే పద్ధతిపై ట్రాక్టర్లు, బుల్ డోజర్లు ఇస్తామని కొన్ని విదేశీ కంపెనీలు, భారతీయ కంపెనీలు తమ సంసిద్ధతను వెల్లడించాయని, ప్రభుత్వము ఈ విషయాన్ని పరిశీలిస్తున్నదని వ్యవసాయమంత్రి శ్రీ బలరామి రెడ్డి శ్రీ రామగోపాల్ రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు.

చాంద్ర విశ్వావసు సం॥
శ్రావణ కృష్ణ సప్తమి రా 9-42
భరణి రా 8-57
ఉద 6-16 మొ: 7-51 వరకు
స్మా-శ్రీ కృష్ణజయంతి
[శాలివాహనశకము: 28-5-1887]
19-8-1965 గురువారము

చాంద్ర విశ్వావసు సం॥
శ్రావణ కృష్ణ అష్టమి
రా 8-49 కృత్తిక రా 8-49
ఉద 8-47 మొ: 10-22 వరకు
వైష్ణవ జన్మాష్టమి
[శాలివాహన శకము: 29-5-1887]
20-8-1965 శుక్రవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

19 ఆగస్టు 1965 గురువారం

పంజాబీ సుబా ఉద్యమము

—o—

మొన్న ఆగస్టు 16వ తేదీ నాడు అమృత్ సర్‌లో మాట్లాడుచు అకాలీల నాయకుడు సంత్ ఫతేసింగ్ ప్రకటించిన విషయాలను గమనించిన వారికి తిరిగి అకాలీల పంజాబీ సుబా ఉద్యమం తీవ్ర స్వరూపము ధరించగలదను అభిప్రాయము కలుగగలదు. సెప్టెంబరు నెల పదవ తేదీలోపల కేంద్ర ప్రభుత్వము పంజాబీ సుబా నిర్మాణానికి అంగీకరించకపోయినచో తాను అదేరోజు నుండి రెండు వారాలపాటు నిరాహార దీక్షను జరుపగలనని, ఒకవేళ యీ రెండు వారాల నిరాహార దీక్షవలన గూడ తమ కోరిక ఫలించకపోయినచో తాను సెప్టెంబరు నెల 25వ తేదీన తనకు తాను నిప్పంటించుకుని సజీవ దహనానికి సిద్ధము కాగలనని మొన్న అమృత్ సర్‌లో మాట్లాడుచు అకాలీల నాయకుడు సంత్ ఫతేసింగ్ ప్రకటించినాడు. పంజాబీ సుబా స్థాపనకొరకు యెట్టిచర్యనైనా తీసుకోనవలసినదిగా యింతకు ముందు అకాలీ దళం తనకిచ్చిన అధికారాలకు అనుగుణంగా సంత్ ఫతేసింగ్ యిటువంటి నిర్ణయాన్ని ప్రకటించినాడన్న మాట.

అకాలీల నాయకుడు సంత్ ఫతేసింగ్ అమృత్‌సర్ ప్రకటన యింతటితో ఆగలేదు. సిక్కుల అత్యున్నత మత కేంద్రమైన అకాల్ తఖ్తు సమీపములో అకాలీలను ఉద్దేశించి మాట్లాడుచు కేంద్ర ప్రభుత్వము పంజాబీ సుబా విషయములో ఒక నిర్ణయానికి రావడానికి తాను యిరువది అయిదు రోజుల వ్యవధిని యిచ్చుచున్నానని గూడ ఫతేసింగ్ తెలిసినాడు. సెప్టెంబరు నెల 25వ తేదీనుండి తన నిరాహారదీక్ష. అకాలీల ఆందోళన ప్రారంభమయిన తరువాతగాని, ముందుగాని పోలీసులు అమృత్ సర్‌లోని సిక్కుల మత కేంద్రం స్వర్ణదేవాలయం లోపల ప్రవేశించడానికి ప్రయత్నం చేయరాదట; ఒకవేళ అటువంటి ప్రయత్నం జరిగినచో సిక్కుల మృతదేహాల మీది నుండి దాటి పోలీసులు స్వర్ణదేవాలయం లోనికి ప్రవేశించవలసి రాగలదని సంత్ ఫతేసింగ్ బెదిరించినాడు. అయితే సంత్ ఫతేసింగ్ మాటలను కేవలము బెదిరింపులుగానే తీసుకొనడము భావ్యము కాదు. సిక్కులలో మతోద్రేకాన్ని రేకెత్తించడానికి, రాజకీయాలను మతముతో కలిపి కలుషితముచేసి పంజాబీ సుబా కొరకు తీవ్రమైన ఆందోళనను జరుపడానికి అకాలీలు గట్టి ప్రయత్నాలు చేయుచున్నారనడములో యెంత మాత్రము అనుమానము లేదు. రాజకీయాలను మతముతో కలగాపులగము చేసి సిక్కులను ఉద్రిక్తులను చేయడానికి తీవ్రమైన, అభ్యంతరకరమైన పదజాలాన్ని ఉపయోగించడము అకాలీలకు క్రొత్తగాదు.

1959 తరువాత సంత్ ఫతేసింగ్ తిరిగి నిరాహార దీక్షకు పూనుకొనడము, పెద్ద యెత్తున అకాలీలు పంజాబీ సుబాకొరకు ఆందోళన జరుపడానికి నిశ్చయించడము యిది ప్రథమ పర్యాయము. ఇంతకు ముందు వలె యిప్పుడు పంజాబ్ పరిపాలన పటిష్ఠముగా లేదను విషయము అందరికి తెలిసినదే; కైరాన్ తరువాత పంజాబ్‌లో యేర్పడిన ప్రభుత్వములో యింకను ఐకమత్యము నెలకొనలేదు; బహిరంగముగానే పంజాబ్ కాంగ్రెసులో ముఠాలు పనిచేయుచున్నవి. ఈ అవకాశాన్ని వినియోగించుకొని పంజాబ్ రాజకీయాలు అస్థిరముగా ఉన్నప్పుడే పంజాబీ సుబా ఆందోళనను విజృంభింప చేయడము లాభప్రదము కాగలదని అకాలీలు భావించుచున్నారు. అకాలీల ఆందోళన ప్రారంభముకాగానే వారికి వ్యతిరేకముగా పంజాబ్‌లోని జనసంఘం తదితర పక్షాలు అలజడులను మొదలు పెటగలవు. మొత్తము మీద పంజాబ్‌లో క్లిష్టమైన పరిస్థితి తలయెత్తెడి సూచనలు కనుపించుచున్నవి. ఒకవైపున పాకిస్తాన్ మన సరిహద్దులలో దురాక్రమణలు, దాడులు జరుపుచుండగా మరొక వంక సరిహద్దు రాష్ట్రమయిన పంజాబ్‌లో అంతర్గత కలహాలు, విధ్వంసక కార్యకలాపాలు, ఆందోళనలు చెలరేగడము చాలా ప్రమాదకరము. ఈ ప్రమాదకర పరిస్థితిని సమర్థవంతముగా తట్టుకొనడానికి పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వము సకాలములో తగు చర్యలు తీసుకొనడము అత్యవసరము.

.....

సర్వేపటాలు తయారీకి హైదరాబాదులో నమూనా కేంద్రం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

దేశాభ్యుదయానికి రూపొందిస్తున్న అభివృద్ధి ప్రాజెక్టులూ, అమలుజరుగుతున్న ప్రాజెక్టులకూ అవసరమైన పటాలు, సర్వేలూ హేతుగా తయారు చేయడానికి హైదరాబాదులో ఒక నమూనా ఉత్పత్తి, శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పనున్నారు. ఆంధ్రలో ఉత్పత్తి కర్మాగారం, శిక్షణకేంద్రము రెండూ వుంటాయి. యునైటెడ్ నేషన్సు ప్రత్యేక నిధి దీనికి నెలకొల్పడానికి నడుం బిగించింది.

ఇందునిమిత్తము ప్రపంచ శిశు సంక్షేమ నిధి 1.85 మిలియను డాలర్లను కేటాయించింది. ఈ ప్రాజెక్టు నిమిత్తం భారత ప్రభుత్వం 1.48 మిలియన్ల రూపాయలను వినియోగపరుస్తుంది.

ఈ ప్రాజెక్టు నిర్వహణ పథకం పైన కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ యస్. జి. రామనాథన్, యునైటెడ్ నేషన్సు ప్రత్యేక నిధి నిర్వహణ కార్యాలయము డైరెక్టరు ఆర్థర్ గార్డు నిమిత్తు నిన్న సంతకాలు చేశారు.

—

రక్షణ మంత్రి శ్రీ చ్యవన్‌కు మాతృ వియోగం

బొంబాయి, ఆగస్టు 18

భారత రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ తల్లి శ్రీమతి విశాబాయి చ్యవన్ (96) నేటి తెల్లవారుజామున ఒంటిగంటకు తమ స్వగృహములో ఇక్కడ పరమపదించారు.

ఈవార్త నిన్న వెంటనే బయలుదేరి శ్రీ చ్యవన్ నేటి ఉదయమే విమానములో ఢిల్లీ నుండి ఇక్కడికి చేరారు.

సమితి విజ్ఞప్తిని నిర్లక్ష్య పరచలేదు

శ్రీనగర్-లెహ్ రోడ్డును పాక్ దుండగులు విధ్వంస పరచకుండానే ఈచర్య అని శ్రీ మిశ్రా వివరణ

న్యూయార్క్, ఆగస్టు 18

కాశ్మీరులోని కార్గిల్ ప్రాంతంలో మూడు కీలక కేంద్రాలను భారత దళాలు పునరాక్రమించుకోడం ప్రతీకార చర్యకాదని ఐక్యరాజ్యసమితి ఉన్నత కార్యదర్శి ఉథాంట్ విజ్ఞప్తిని నిర్లక్ష్యము చేయడమూ కాదనీ భారత ప్రతినిధి శ్రీ బి. సి. మిశ్రా నిన్న ఉథాంటును కలిసి స్పష్టపరిచారు. భారత దళాల చర్య కేవలము కార్గిల్ రంగానికి మాత్రమే పరిమితమైనదని శ్రీ మిశ్రా నిన్న కలిసినప్పుడు ఉథాంట్‌కు భారత ప్రభుత్వ వైఖరినిగురించి హామీ అందజేశారు.

శ్రీనగర్ - లెహ్ రోడ్డును అటకాయించి రాకపోకలను బంద్ చేయించాడని పాకిస్తానీ దాడిదారులు దుండగులు తీవ్రముగా ఉద్దేశిస్తున్నందున కార్గిల్ రంగములోని ఈమూడు కీలక కేంద్రాలనూ భారత దళాలు పునరాక్రమించుకొని ఆ రోడ్డును సంరక్షించుకొనే చర్యలు గైకొనవలసి వచ్చిందని శ్రీ బి. సి. మిశ్రా తెలిపారు. శ్రీనగర్-లెహ్ రోడ్డు భారత దళాలకు కీలకమైనదనీ లడఖ్‌లోని సైనికులను ఎదుర్కోడానికి జాగ్రత్తచర్యలు తీసుకోడానికి ఈరోడ్డు చాలా అవశ్యకమనీ శ్రీ మిశ్రా వివరించారు.

సమితి ఉన్నత కార్యదర్శి పరిస్థితి తీవ్రతను గమనించే ఉన్నారనీ అయితే తా నేకార్య తీసుకోదలుచుకున్నదీ ఉథాంట్ సూచించలేదనీ శ్రీ మిశ్రా విలేకరులతో ప్రస్తావిస్తూ అన్నారు.

ఉథాంట్ నిన్న పాకిస్తాన్ ప్రతినిధి ఇంజదలీనికూడా పిలిపించి మాట్లాడాడు.

భారత - పాకిస్తాన్ ప్రతినిధులతో సమితి ఉన్నత కార్యదర్శి మాట్లాడారన్నమాట తప్ప మరే విషయాన్నీ సమితి ప్రతినిధి ధ్రువపరచలేదు. యుద్ధ విరమణ రేఖను పాటించి అక్కడ ప్రశాంతతను సాధించడానికి అనువుగా సమితి కార్యదర్శి మౌనముగా దౌత్య వర్గాలద్వారా కృషి కొనసాగిస్తున్నారని తెలుపబడింది.

ఆగస్టు 5న కాశ్మీరులో పాకిస్తాని దుండగుల ప్రవేశం, దాడులు ప్రారంభమయ్యాయి. అప్పటినుండి ప్రతిరోజూ ఇండియా - పాకిస్తాన్ ప్రతినిధుల్ని ఉథాంట్ కలిసి మాట్లాడుతూనే ఉన్నారు. 450 మైళ్ళ పొడవు కాశ్మీర్ యుద్ధవిరమణ రేఖ వెంబడి పాకిస్తాన్ దుండగులు సరిహద్దుల నుల్లంఘించి కావిస్తున్న అక్రమాలపట్ల ఉథాంట్ తన ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. సమితి సైనిక అధికారులు పరిశీలకులు దర్యాప్తు చేస్తున్నారనీ ప్రతీకార చర్యలకు దిగవలదని ఉథాంట్ ఇండియా, పాకిస్తాన్‌లకు విజ్ఞప్తి చేశారు.

అమెరికా - బ్రిటన్ సమాలోచనలు

కాశ్మీర్‌లో పాకిస్తాని దుండగులు సృష్టించిన తీవ్రవాతావరణం దృష్ట్యా ఇండియా-పాకిస్తాన్ సంబంధాల్ని గురించి బ్రిటిష్ ప్రభుత్వ సీనియర్ అధికారి సిరిల్ పిశార్డు, అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్కుతో సమాలోచనలు జరుపుతున్నాడు. పిశార్డు లండన్ నుండి ఈ సమాలోచనలకయి వాషింగ్టన్ వచ్చి మూడు దినాలు ఉన్నాడు. ప్రతి అరు మాసాల కొకసారి ఆయన వాషింగ్టన్‌కు చర్చలకు వస్తుంటాడనీ ప్రత్యేక విశేషమేమీ లేదనీ బ్రిటిష్ దౌత్య కార్యాలయాధికారి ఒకరు చెప్పారు.

అమ్మూలో నిషేధాజ్ఞలు

అమ్మూనగరంలో జిల్లా మేజిస్ట్రేట్ రెండు నెలలపాటు 144 వ సెక్షను అమలు జరుపుతూ ఉత్తర్వులు జారీ చేశారు. సరిహద్దులలోని అఖ్నూర్, రణబీర్ సింగ్‌పురా, సాంబా నగరాల్లో కూడా ఈ నిషేధాజ్ఞలు తక్షణము అమలులోకి తేబడ్డాయి. పాకిస్తాని విధ్వంసకుల చర్యల్ని నిరోధించేందుకు ఈ నిషేధాజ్ఞలు ఉద్దేశించబడ్డాయి.

గంగ్‌బుల్ గ్రామం ధ్వంసం

ఆగస్టు 9న శ్రీనగర్‌కు ఐదుమైళ్ళ దూరానగల గంగ్‌బుల్ అను గ్రామాన్ని పాకిస్తానీ దాడిదారులు పూర్తిగా ధ్వంసంచేసి తగులబెట్టారు. అక్కడికి ప్రతిరక్షణ వారిని కొంపాయి అధికారులు చూపించారు. గ్రామస్థులంతా తమ కొంపా అస్తి అన్నీ వదలి పారిపోయారు. అనంతరము పాక్ దుండగులు ఆ గ్రామాన్ని తగులబెట్టారు. ఈ గ్రామంవద్దనే భారత రక్షణ దళాలకూ పాకిస్తానీ దుండగులకూ తీవ్రమైన సంఘర్షణలు జరిగాయి. ఇక్కడినుండే పాకిస్తానీలు మూడువైపులనుండి శ్రీనగర్‌లోకి ప్రవేశించాలని ప్రయత్నించారుగాని మన రక్షణ దళాలు నిరోధించాయి. దుష్టుల్లు కప్పుకొనివచ్చిన పాకిస్తానీ దుండగులు అకస్మాత్తుగా మన పోలీసులమీద కాల్పులు జరిపారు. చనిపోయిన పోలీసుల గడియారాలు, ఉంగరాలు, గుర్తింపు కార్డులు వారు దోచుకువెళ్ళారట.

ఢిల్లీలో శ్రీ తారిఖ్

కాశ్మీర్ సమాచార మంత్రి శ్రీ ఎ. ఎం. తారిఖు ఢిల్లీవచ్చి రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుసేన్‌ను, ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రిని కలిసి కాశ్మీర్‌లోని తాజా పరిస్థితిని వివరించారు. ఆయన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌ను కూడా కలిశారు. విలేకరులతో ముచ్చటిస్తూ శ్రీ తారిఖు పాకిస్తానీ దాడిదారులెవరికీ కాశ్మీర్ భూమిదానీ కాలట్టి వారు స్థానికులనడానికి వీలులేదనీ ఇది స్థానిక విప్లవంగా పాకిస్తాన్ కావిస్తున్న ప్రచారం శుద్ధాబద్ధమని దీనితోనే తేలుతున్నదనీ ఈదాడిదారులంతా పశ్చిమపాకిస్తాన్‌కు చెందినవారుగా కనిపిస్తున్నారనీ తెలియజేశారు.

—

చందుపట్లు పాఠశాలలో సైన్సు క్లబ్బు ప్రారంభోత్సవం

చందుపట్ల, ఆగస్టు 18

చందుపట్లలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘం ప్రారంభోత్సవము శ్రీ ఎ. లక్ష్మీనరసింహారెడ్డి, (జిల్లా పరిషత్ అధ్యక్షులు) 18వ తేదీన జరిపారు. విద్యార్థి అసోసియేషను తోడిన సైన్స్ లేబరేటరీ ఆటమైదానముల పర్యాటను మంజూరు చేసేందుకు కృషి చేయునట్లు ఆయన వాగ్దానము చేశారు. శ్రీ పి. వెంకటరావు, (జిల్లా విద్యాశాఖాధికారి) సైన్స్ క్లబ్బు ప్రారంభోత్సవము చేశారు. శ్రీ కె. రామచంద్రారెడ్డి(రాష్ట్రోపాధ్యాయ అసోసియేషను అధ్యక్షులు) విద్యార్థులు ఏర్పాటు చేసిన "మాక్ అసెంబ్లీ"ని ప్రారంభించారు.

శ్రీ సి. వెంకటరెడ్డి, (నల్లగొండ జిల్లా ఉపాధ్యాయ సంఘాధ్యక్షులు) విద్యార్థులను, ఉపాధ్యాయుల సంఘాన్ని, ఉపాధ్యాయులు కష్టపడి పని చేయవలెనని, అందుకు విద్యార్థులు శ్రద్ధాభక్తులతో విద్య నభ్యసించవలెనని ఉద్ఘాటించిరి. ఈ బహిరంగసభ శ్రీ డి. నారాయణరెడ్డి, గ్రామ పంచాయితీ అధ్యక్షులవారి అధ్యక్షతలో జరిగినది.

—

విజయవాడలో పోలీసు సిబ్బంది

శాసనసభలో ప్రశ్నకు హోంమంత్రి సమాధానం

హైదరాబాద్, ఆగస్టు 18

నిన్న శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయములో హోంమంత్రి శ్రీ మీర్ అహమ్మదలీఖాన్ విజయవాడలో పోలీసుసిబ్బందిని ఎక్కువ చేయవలెనని ప్రభుత్వం ఉద్దేశించిందని కాని, దానికి తగు సదుపాయములు లేనందున ఈవిషయంలో ఇంకా ఏమీ చేయలేక పోయిందని తెలియజేశారు.

విజయవాడలో జనాభా పెరుగుదల దృష్ట్యా అచ్చట పోలీసు సిబ్బందిని ఎక్కువ చేయవలెనను విషయము ప్రభుత్వము గుర్తించిందని ఆయన అన్నారు.

ఒక ప్రతిపక్ష సభ్యుడు విజయవాడలో ఇద్దరు గొప్ప ప్రాపకమున్న వ్యక్తులమధ్య కలహాలు రానున్నవని ఈ దృష్ట్యా నైనా అచ్చట పోలీసు సిబ్బంది ఎక్కువ కావలెననగా, మంత్రి పార్టీ కలహాలకు సిబ్బంది నెక్కువచేయుటకు ఎలాంటి సంబంధములేదని పక్కాడించింది.

నెల్లూరుజిల్లా అబ్బూరులో రుణము బియ్యము పటుబడి

శాసనసభలో నిన్న మరో ప్రశ్నకు జవాబిస్తూ గత ఫిబ్రవరి మాసములో నెల్లూరుజిల్లా అబ్బూరు గ్రామములో పోలీసువారు లక్ష రూపాయల విలువగల బియ్యపు నిల్వలను పట్టుకొనిన మాట వాస్తవమేనని ఈవిషయంలో నలుగురు వ్యక్తులను అరెస్టుచేశారని వారిపై కోర్టులో కేసు పెట్టారని వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామి రెడ్డి వక్కాణించారు.

.....

పోలీస్ కానిస్టేబుల్ ఆత్మహత్య

హైదరాబాదు, ఆగస్టు 18

వరంగల్ కోట పోలీస్ స్టేషన్‌లో అంకూస్ అను పోలీస్ కానిస్టేబుల్ నిన్న ఆత్మహత్య చేసుకున్నాడు. నిన్న ఈతను కావలాడ్యూటీపై ఉండెను. ఈ ఆత్మహత్య కారణాలు తెల్యరాలేదు.

దేశంలో కిరోసిన్ కొరత ఉన్నట్లు ఎవ్వరూ అనలేదట

లోకసభలో మంత్రి ప్రస్తావనపై గందరగోళం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

దేశంలో ఎక్కడా కిరోసిన్, డీసెలు నూనెలు కొరతగా ఉన్నట్లు ఎవరూ ఎక్కడ నుండి ఫిర్యాదు చేయనేలేదని నేడు లోకసభలో రసాయనాల మంత్రి హుమాయూన్ కబీర్ ప్రకటించగా సభవారు పగలబడి నవ్వారు. మంత్రి ప్రకటన శుద్ధాబద్ధమని వాడు వెంటనే లేవి ఆక్షేపణలు వెల్లడించారు.

పక్షులు ఒకేసారి లేవి గందరగోళముగా మాట్లాడే పద్ధతిగగ్గనందుకు స్పీకరు హుకుంసింగ్ మందలించారు.

మంత్రియే అసత్య ప్రకటనలుచేస్తుంటే ఇక ఎవరేమిచేయగలరని శ్రీ భరతకుమార్ ఆజాద్ (కాం) అనగా ప్రతిపక్షాలవారు హర్షధ్వనులు చేశారు. బహుశామంత్రి విదేశాల్లో పర్యటిస్తుంది గురించి మాట్లాడుతున్నారేమో అని శ్రీ యస్. యం. బెనర్జీ అక్షేపించారు.

గందరగోళం కొంతసేపు కొనసాగింది. స్పీకరు తరువాత ఈ సమస్యపై చర్చకు అనుమతించదలిచి అప్పటికి మరో అంశాన్ని చేపట్టారు.

అదనపు నీరు విడుదల

ఉస్మాన్‌సాగర్ హిమాయత్ సాగర్ లనుండి

హైదరాబాదు ఆగస్టు 18

ఏటా మూసినదీ వరదలను నిరోధించడానికి ఉస్మాన్‌సాగర్ హిమాయత్ సాగర్ వరదగేట్లను తెరవడం జరుగుతూ వుంటుంది. ఈ ఏడాది వర్షాలు ముందుగా అరంభమయ్యాయి అందుచేత యీ వరద గేట్లను ఏ సమయంలోనైనా తెరవవచ్చు. అందువల్ల ఈ నది యిరువైపుల ఉస్మాన్‌సాగర్ హిమాయత్ సాగరునుండి అంబర్‌పేట అవతలివరకు నివసించే ప్రజలు ముఖ్యంగా కార్వాన్, మలక్‌పేట దాదరుగాట్ బ్రిడ్జివద్ద వంటి పల్లపు ప్రాంతాలలో గుడిసెలు వేసుకుని నివసించే ప్రజలు ప్రమాదస్థాయి నుండి తొలగిపోవలసిందిగా హెచ్చరించబడుతున్నారు. హుస్సేన్ సాగర్ విషయంలో వరదలను నిరోధించడానికి ఏర్పాట్లు లేవు అందుచేత బిర్లా సినిమా హిమాయత్‌నగరు మధ్య వరదకాలువ గట్లకు యిరువైపులా సికింద్రాబాదు లోలక్ష్మీ డిగ్రీ వరదకాలువ మొదలు కొని బిగంపల్లి నల్లకుంట మొదలయిన ప్రాంతాలలో నివసించే అందరుపేట వరకు శాలువకు యిరువైపులనూ వున్న గుడిసెల యిండ్ల ప్రజలు ప్రమాదస్థాయి నుండి తొలగవలసిందిగా హెచ్చరిక చేయబడుచున్నారు.

విదేశాలలోని మన ప్రచార నిపుణులు పాక్ అనుకూలురు

లోకసభలో కాంగ్రెసు సభ్యుని ఆరోపణ

న్యూఢిల్లీ, ఆగస్టు 18

విదేశాలలో మనదేశ ప్రచార నిపుణులుగా ఉన్న కొందరు వ్యక్తులు పాకిస్తాన్ అనుకూలురని నిన్నలోకసభలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ టి. యస్. పట్టాభిరామన్ ఆరోపించారు. మన దేశము తరపున విదేశాలలో ప్రచార కమిత్తకు నియమించబడే వ్యక్తులను జర్నలిస్టుల ప్యానెల్ ద్వారా నియమించాలని ఆయన సూచించారు.

శ్రీ పట్టాభిరామన్ ఆరోపణసభలో కలవరాన్ని కలిగించింది. ఈ ఆరోపణ చాలా తీవ్రమైనదని విదేశ వ్యవహారాల డిప్యూటీమంత్రి శ్రీ దినేష్‌సింగ్ వ్యాఖ్యానించారు.

విదేశాలలోని మన ప్రచార నిపుణులపై అనుమానాలు ఉండి దానికి తగిన ఆధారాలు ఉంటే విదేశ వ్యవహారాలశాఖకు సభ్యులు పంపించిఉండవలసిందని ఆయన అన్నారు. అప్పుడు కాంగ్రెసు సభ్యులలో కొందరు ఇప్పటికే ఆ సమాచారాన్ని ప్రభుత్వానికి పంపించామని కేకలు వేశారు.

అలాంటి సమాచారం తమ శాఖకు పంపి అందలేదని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణసింగ్ మధ్యలో కలుగజేసుకుని చెప్పారు.

.....

పేస్ట్రీలు తిన్న 150 మందికి జబ్బు

సిస్లీ, ఆగస్టు 17

ఇక్కడ నిన్న పేస్ట్రీలు తినినందువల్ల 150 మంది రోగ్రగస్తులయ్యారని, వారిని ఆసుపత్రిలో చేర్చారని తెలుస్తున్నది. వాటిలో విషపదార్థం కలిసినట్లుభావించబడింది.

ఆరోగ్యాలను అమ్మిన దుకాణాన్ని మూసుకు నెలలవరకు మూసివేయవలసిందని ప్రభుత్వం ఆజ్ఞలు జారీచేసింది.

స్వాతంత్ర్యదినోత్సవ వార్తా విశేషాలు

సికింద్రాబాద్ పొగాకుబజారులోని సికింద్రాబాదు గుమాస్తాల సంఘ కార్యాలయమునందు 18వ స్వాతంత్ర్యోత్సవము జరిగినది జాతీయజెండా శ్రీ సముద్రాల కేశవులు ఎగురవేశారు. సంఘాధ్యక్షులయిన శ్రీ కంకర్ల వెంటయ్య అధ్యక్షత వహించారు. శ్రీ వెంకటేశ్వరరావుగారు శ్రీ కాల్‌రాజుగారు శ్రీ జ్ఞానుమోచే శంకర్‌రావు కూడా గుమాస్తాల సమస్యలపై నూతన సభ్యత్వమును గూర్చి, సంఘటిత శక్తిని గూర్చి ఉపన్యసించారు.

స్వాతంత్ర్య దినోత్సవమునాడు పూల్‌బాగ్ గగన్‌మహల్ రోడ్ అస్తీ కమిటీ అధ్యర్యాన శ్రీ టి. అంజయ్య (యం. యల్, ఏ) పతాకావిష్కరణం గావించారు. కౌన్సిలరు శ్రీ కె. వి. నరసింహారావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ చిత్తారయ్య, శ్రీ జి. రాజం, శ్రీ జి. మల్లయ్య ప్రసంగించారు. అనంతరము నెహ్రూ గాంధీ జట్లమధ్య జరిగిన కబడ్డీ పోటీలో నెహ్రూ జట్టు గెలుపొందినది.

15-8-65 ఆదివారం ఉదయం గం 9-30లకు మహారాజ్‌గంజ్ ఈశ్వరాలయం ప్రాంగణ బాలికాపాఠశాల ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ సంరంభమున శ్రీ గౌరిశెట్టి పన్నయ్యగుప్త అధ్యక్షతలో శ్రీ యమ్. విశ్వేశ్వరయ్య తివర్ణపతాకాన్ని ఎగురవేశారు.

విద్యార్థులకు మిఠాయి పంచివారు ప్రాథమికపాఠశాలకు రు 51 బాసుగా నొసంగిరి. శ్రీ శివరాజ్ స్వాతంత్ర్యదినోత్సవము గురించి ఉపన్యసించారు. శ్రీ యమ్. జగన్నాథ్ ఛాన్ నేటి క్లిష్ట పరిస్థితి మనము దేశ రక్షణకయి తోడ్పడవలయునని వివరించారు. పాఠశాల కార్యదర్శి యస్. కుమార స్వామి ధన్యవాదాలు తెలిపారు.

సైదాబాదులోగల పటేల్‌నగర్ కాలనీలో స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా అంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ రవాణాశాఖ అధ్యక్షులు శ్రీ వి. బి. రాజు పతాకావిష్కరణ కావించారు. దేశ రక్షణకు జాతీయ సమైక్యతకు ప్రజానీకం ఇదివరకు కృషి కావించాలని ఆయన ఉద్బోధించారు.

కాలనీ సంక్షేమ సంఘ అధ్యక్షులు శ్రీ జగన్నాథరావు పాఠశాలలకు మిఠాయి పద్దతులు ప్రదేశపెట్టటంవలన అన్నులను పెంచవలసినదని కాలనీ వాసుల తరపున అభ్యర్థించారు. సంఘ కార్యదర్శి శ్రీ ఇంద్రారెడ్డి వందన సమర్పణ కావించారు.

హైదరాబాదు ఖాది సమితి ఎంప్లాయిజ్ యూనియన్ ఆధ్వర్యాన 15 ఆగస్టు ఉదయము సుల్తాన్ బజార్‌లో హైదరాబాదు ఖాది సమితి మరియు ఖాది ప్రగామోద్యోగ భండార్ ఎదుట జండా వందనము జరుపబడెను.

జండా వందనము శ్రీ తేన్నేటి విశ్వనాథం. కాచిం రాదిని తర్వాత అదే స్థలములో శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్ (మాజీ మేయర్) అధ్యక్షములో బహిరంగ సభ జరుపబడెను. దీనిలో యూనియన్ యొక్క ప్రతినిధి మరియు ఇతర కార్యకర్తల ఉపన్యాసములు జరుపబడెను.

హైదర్‌పాషా కోట ప్రాథమిక పాఠశాల స్థానిక ప్రస్తార్భా విద్యాలయాలతో పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు కలసి ప్రభాత్ ఫేరీ జరిపారు. శ్రీ రాజిరెడ్డి పతాకము ఎగురవేశారు. మహ్మద్ ఉస్మాన్ అలీ శ్రీ చక్రపాణి శ్రీ పాండురంగాచారి, పోచయ్య. కృష్ణమూర్తి (శ్రీ నాగయ్య) శ్రీ అన్నారెడ్డి, శ్రీ రాంరెడ్డి శ్రీ మధులు, పుష్పాంజలి, జయప్రభ. వి

హైదరాబాద్‌లో టూరిస్టు హోటల్ నిర్మాణం

హైదరాబాద్, ఆగస్టు 18

వాల్తేరు ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌లో ఒక టూరిస్టు విశ్రాంతి భవనాన్ని నిర్మించాలని భారత టూరిజం హోటల్ కార్పొరేషన్ భావిస్తున్నట్లు నిన్న అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో రవాణా కార్మిక శాఖా మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి తెలియజేశారు. రాష్ట్రాధికారులతో ముచ్చటించి ఈ ప్రతిపాదనను ఖాయపరుచుకు వెళ్లడానికి తంగలో కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ హైదరాబాదు రానున్నట్లు కూడా ఆయన తెలిపారు.

పోలెండుకు 70 వేల టన్నుల మాంగనీసు ఎగుమతికి ఒప్పందం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

భారత ఖనిజాలు లోహాల వాణిజ్య కార్పొరేషన్ 1966 లో పోలెండుకు 70 వేల టన్నుల మాంగనీసుఖనిజాన్ని ఎగుమతిచేయడానికి అనువుగా పోలిష్ వాణిజ్య ప్రతినిధివర్గంతో ఒప్పందము కుదుర్చుకున్నది.

ప్రపంచ బ్యాంకునుండి ఇండోనీషియా ఉపసంహరణ

ప్యారిస్, ఆగస్టు 18

ప్రపంచబ్యాంకు సభ్యత్వంనుండి ఇండోనీషియా వైదొలిగినట్లు నిన్న ప్రకటించబడింది.

ఈ నిర్ణయం నిన్నటినుండే అమల్లోకి వచ్చింది.

డా॥ లోహియా దరఖాస్తు

ఆగస్టు 24 నసుప్రీంకోర్టువిచారణ

న్యూఢిల్లీ, ఆగస్టు 18

సోషలిస్టు నాయకుడు డా॥ రామ్ మనోహర్‌లోహియా యాను ఎదుకు విడుదల చేయరాదో సంజాయిషీ కోరుతూ సుప్రీంకోర్టు నిన్న బిహార్ ప్రభుత్వానికి ఒక నోటీసు జారీచేసింది.

డా॥ లోహియా పెట్టుకున్న హెబియస్ కార్పస్ దరఖాస్తుపై సుప్రీం కోర్టు ఆగస్టు 24న విచారణ ప్రారంభిస్తుంది. ప్రస్తుతము హజారీబాగ్ సెంట్రల్ జైలులో ఉన్న డాక్టరు లోహియాకూడా అప్పటికి కోర్టుకు హాజరయ్యేందుకు అనుమతింపబడాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

57 లక్షల కొత్త ఇళ్ళ నిర్మాణం

చతుర్థ ప్రణాళికా కాలంలో గృహనిర్మాణ కార్యక్రమం

న్యూఢిల్లీ ఆగస్టు 18

గృహవసతి మానవుడిప్రాథమిక అవసరాలలో ఒకటనీ, అందువల్ల విధిగా ప్రజలకు వసతి సౌకర్యాలుకల్పించాలనీ మనప్రధాన మంత్రి యిటీవల ఢిల్లీలో ఒక భవనానికి పారిభోక్తృవము చేస్తూ ఉద్ఘాటించారు.

సాంఘిక అవసరాలనూ, ప్రయోజనాలనూ దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం గృహ నిర్మాణ కార్యక్రమాలను రూపొందించాలనికూడ ఆయన హెచ్చరించారు. ఆహారం, వస్త్రం, వసతి మానవుని ప్రాథమిక అవసరాలు. వైద్య సహాయం, విద్యా సౌకర్యాలు కూడా వుండాలి. బాగాచిన్నదేశాలు, అభివృద్ధి చెందిన దేశాలూ అయిన స్వీడెన్, స్విట్జర్లాండు వంటి దేశాలలో కూడ ప్రజలందరికీ గృహవసతికల్పించామన్న పూర్తి సంతృప్తి లేనేలేదు.

ఇకమన దేశంలో ప్రజలందరికీ తిండి, ఉపాధి కల్పించలేని స్థితిలో వున్నాము. అందరికీ గృహవసతి కల్పించడం కొన్నేళ్ల తర్వాతగాని సాధ్యం కాదు. అంటే ఈ సమస్యను నిర్లక్ష్యం చేయాలని అర్థం కాదు. నిర్లక్ష్యం చేయడం లేదు కూడ. యీవిధంగానే సాగుతుంది. ఎందుకంటె ఇల్లు కట్టుకోడం, పెళ్ళి చేసుకోడం, భూమి కొనుక్కోడం వ్యక్తులలో సహజంగా మోజు వుంటుంది.

జనాభా పెరుగుదల రేటు హెచ్చు

తృతీయ ప్రణాళికా కాలములో, అంటే 1961 నుంచి 1966 వరకూ గృహ నిర్మాణ కార్యక్రమానికి రూ॥ 1535 కోట్లు వెచ్చించబడ్డాయి. అందులోరు 460 కోట్లుప్రభుత్వమూ మిగిలినవి విడివ్యక్తులూ వ్యయపరిచారు. చతుర్థ ప్రణాళికా కాలంలో, అంటే 1966 నుంచి 71 వరకూ, గృహనిర్మాణ కలాపాలకు రు. 2460 కోట్లు పెట్టుబడిపెట్టుకున్నారు. ప్రణాళిక మొత్తం పెట్టుబడిలో యిది పదవ వంతు. ఈ మొత్తములో సుమారు 57 లక్షల ఇళ్ళు నిర్మిస్తారు. ఈవ్యయము మొత్తములో సుమారు రు. 1010 కోట్లు ప్రజానీధుల ద్వారా లభిస్తాయి. అయితే ఇది సముద్రంలో ఒక నీటి బొట్టు లాంటిది. ఒకఆశ్చర్యకరమైన విషయమేమిటంటే, ఈ ఇళ్ల నిర్మాణం జరిగిన తర్వాత దేశములో ఇళ్ళకొరత పూర్తిగాంకంటె పెరుగుతుంది.

జనాభా విపరీతంగా పెరుగుతూండటమే యిందుకు కారణం. తృతీయ ప్రణాళికా కాలములో సుమారు 42 లక్షల ఇళ్ళు నిర్మించడం జరిగింది. ఐతే అదే కాలంలో కుటుంబాలసంఖ్య 105 లక్షలు పెరిగింది. ఈ పరిస్థితి ప్రభుత్వానికి కూడ సంతృప్తికరంగా లేదు.

ఇళ్ళ అవసరం విపరీతంగా వున్న వర్గాలవారికి సం॥ ఇళ్ళు నిర్మించడము ప్రభుత్వ విధానములోని ముఖ్య విశేషం. ఇళ్లు కట్టుకునే స్తోమతగల వారిని ఇళ్ళు కట్టుకోడానికి ప్రోత్సహించడం మరొక విశేషం.

ఇళ్ళు బాగా అవసరమున్న వర్గాల వారెవరో వారు నగరాలలోనూ, పట్టణాలలోనూ వుండే పారిశ్రామిక కార్మికులు, స్వల్పాదాయవర్గాల వారూ, ముగిసి పేటలలో నివశించేవారు, పాకీపని చేసేవారు, గనులకార్మికులు, తోట కార్మికులు మొదలైన వారు, ఇక గ్రామాలలో వుండే భూములులేని వ్యవసాయ కూలీలు, హరిజనులు, యితర వెనుకబడ్డ వర్గాల వారూనూ. ఇదిగాక ప్రభుత్వోద్యోగులకు, ప్రభుత్వము ఇళ్ళను నిర్మించ వల్సివుంది. రైల్వేలు, తంతి, తపాల శాఖ, రవాణా మంత్రిత్వ శాఖలకు స్వంత గృహనిర్మాణ కార్యక్రమాలున్నాయి. మారుమూల ప్రాంతాలలో నిర్మిస్తున్న వివిధ ప్రాజెక్టుల కాలూకు నివ్వబడిన ఇళ్లు కాకుండా,

ప్రభుత్వోద్యోగులకు గృహ నిర్మాణ కార్యక్రమాన్ని అమలు జరపడముతో పాటు, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా, పారిశ్రామిక సంస్థల ద్వారా, సహకార సంఘాల ద్వారా గృహ నిర్మాణానికి నిధులు సేకరించడానికి కేంద్రంలో ప్రత్యేకంగా గృహ నిర్మాణ మంత్రిత్వ శాఖ వుంది.

గృహ నిర్మాణ పథకాలు

మన దేశంలో అనేక గృహ నిర్మాణ పథకాలు అమలులో వున్నాయి. పారిశ్రామిక కార్మికుల గృహ నిర్మాణ పథకము 1952 నుంచీ అమలులో వుంది. స్వల్పాదాయ వర్గాల గృహ నిర్మాణ పథకం 1954 లో ప్రారంభమైంది. తోట కార్మికుల గృహ నిర్మాణపథకం 1956లోనూ, ముగిసిపేటల నిర్మూలన పథకం, 1956లోనూ, గ్రామ గృహ నిర్మాణ పథకం 1957లోనూ, మధ్యాదాయ వర్గాల గృహ నిర్మాణ పథకం 1959లోనూ, స్థలసేకరణ, అభివృద్ధి పథకం 1959లోనూ, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు అద్దె ఇళ్ళ పథకం 1959లోనూ ప్రారంభమైనాయి.

గత కొంతకాలం సంవత్సరాలుగా నగరాలలో, అందమయిన కొత్త ఇళ్ళు నిర్మించబడినట్లే. గ్రామాలలో పెంకుటిల్లు కనిపిస్తున్నాయి. కాని గ్రామాలలో గృహ నిర్మాణ పరిస్థితి రోజురోజుకూ అధ్వాన్నముగా తయారయింది.

గృహ నిర్మాణపథకం 1957 నుంచీ అమలులోవున్నా, దేశంలో 5567,000 గ్రామాలకూ 6,700 గ్రామాలలో మాత్రం ఇళ్ళు నిర్మించడం జరిగింది. తృతీయ ప్రణాళికాకాలంలో గ్రామాలలో 127,000 ఇళ్ళు నిర్మించడానికి తలపెట్టినా, 1964 నవంబరు వరకూ 15 800ఇళ్లుమాత్రంనిర్మించడంజరిగింది

ఈ పథకం క్రింద, ఇల్లుకట్టవానికి అయ్యేఖర్చులో మూడింట రెండు వంతులు, అంటే 2 వేల రూపాయల వరకూ, కట్టుకునే వారికి అప్పుగా యిస్తారు. గ్రామాలలోని పేద ప్రజలు ఈ ఋణాన్ని భరించలేక తీసుకోడం లేదు. కలవారికి యిది స్వల్ప మొత్తం కాబట్టి తీసుకోడం లేదు,

భూములులేని వ్యవసాయ కూలీలకు ఇళ్ళస్థలాలు యివ్వడం యీ పథకం లక్ష్యాలలో ఒకటి. ఆ విధముగా స్థలాలు మంజూరు చేయడానికి, ముందు వాటిని సేకరించవల్సి వున్నందున యీ పథకం కూడ ముందుకు సాగడము లేదు. స్థలాల యజమానులు వాటిని వదులుకోడానికి అంగీకరించడము లేదు.

చతుర్థ ప్రణాళికలో నూతన దృక్పథం

చండీఘడ్‌లో జరిగిన రాష్ట్ర మంత్రుల సమావేశం, జాతీయాభివృద్ధి మండలియొక్క సాంఘిక సేవా వ్యవహారాల సంఘము గృహనిర్మాణ విధానాన్ని చతుర్థ ప్రణాళిక అవసరాల దృష్ట్యా సాకల్యముగా పరిశీలించింది.

ప్రతి రాష్ట్రములోనూ ఒక గృహ నిర్మాణ సంస్థ వుండాలనీ, రాష్ట్రములోని గృహనిర్మాణ శాఖలన్నీ ఒక మంత్రి క్రింద వుండాలనీ వారు సిఫార్సు చేశారు. కేంద్రములో కూడ ఒక గృహనిర్మాణ సంస్థను త్వరలో నెలకొల్పనున్నారు. స్థానికంగా లభ్యమయ్యే గృహనిర్మాణ పరికరాలనూ, స్థానికముగా లభ్యమయ్యే వృత్తిపని వారినీ గృహ నిర్మాణానికి వినియోగించాలని కూడ ప్రభుత్వఉద్దేశ్యం.

సన్యాల్ హత్యకేసులో ఇద్దరికి మరణ దండన

కొత్తఢిల్లీ, ఆగస్టు 18

సన్యాల్ హత్యకేసులోని యిద్దరు నిందితులు శ్రీ చాంద్, మంజూర్‌లకు నిన్న డిస్ట్రిక్టు మరియు సెషన్స్ జడ్జి పాల్నే మరణ దండన విధించారు. ఈ కేసులోని మరో ఇద్దరు నిందితులు హరి హర్ లంబా మరియు అమ్మూలకుయావజ్జీవ కారాగార వాసశిక్ష విధించబడింది.

కాన్పిల్ల నిరసనదీక్షా విరమణ

హైదరాబాద్, ఆగస్టు 18

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రతిపక్ష సభ్యులు మునిసిపల్ కార్మికులకు తగు అభివృద్ధి కార్యక్రమములకు నిధులను కేటాయింపు చేయుటలో కాంగ్రెసు పార్టీవారి తీరును నిరసిస్తూ శ్రీయుతులు దేవేందర్ గోస్వామి, వెంకటేశం) యి. పద్మనాభన్. నాగమల్లప్ప, కె. నరసింహా మున్నగు ప్రతిపక్ష సభ్యులు ప్రారంభించిన నిరశన వ్రతాన్ని విరమించారు.

మేయరు శ్రీ యం. ఆర్. శ్యామరావు నిరసన వ్రతముపూనిన ప్రతిపక్ష సభ్యులను అంతకుపూర్వము కలిసి వారిచోర్కెలు నెరవేర్చబడగలవని హామీ ఇచ్చారు,

స్వాతంత్ర్య దినోత్సవం

(2 వ పేజీ తరువాయి)

కరీంనగర్

స్వాతంత్ర్య దినోత్సవము అందముగా అలంకరింపబడిన విద్యార్థులు, స్కౌట్లు, గైడ్లుగల పెద్దసమూహపు ఊరేగింపుతో ప్రారంభమైంది. వీరందరూ జాతీయ గీతములను పాడిరి. అన్ని ప్రభుత్వపు కార్యాలయములలో జాతీయ పతాకములు ఎగురవేయబడ్డవి. పోలీసు పరేడు గ్రౌండ్‌నందు జిల్లాకలెక్టర్ శ్రీ డి. అరోరా జాతీయ పతాకమును ఎగురవేసి గౌరవవందనం స్వీకరించారు.

దాదాపు 10,000మంది ప్రజలపెద్ద సమూహంలోకలెక్టర్ ప్రసంగిస్తూ మన చరిత్రలో స్వాతంత్ర్యదినము చాల ప్రముఖదినమని పంచవర్ష ప్రణాళికల ద్వారా మనము చాలప్రగతిని సంపాదించామని, ఇంకామనదేశపు ఆర్థికాభివృద్ధికి చేయవలసిన కార్యక్రమమెంతో యున్నదని రాష్ట్ర అభివృద్ధికిగాను ఏర్పాటుచేయబడ్డ ప్రభుత్వ ఋణమును చేకూర్చుటలో సమావేశమైన ప్రజలందరూ పూర్తిమద్దతునివ్వవలెనని ఉద్బోధించారు.

జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ కె. చొక్కారావు ప్రసంగిస్తూ మనము స్వాతంత్ర్య సంపాదనకయి యెంతో త్యాగము చేయవలసివచ్చిందని, శ్రమ కోర్యవలసివచ్చిందని అన్నిటికంటే ఎక్కువగా ఐకమత్యము కలిగిఉండవలసివచ్చిందని ఉద్ఘాటించారు.

ఉదయము కలెక్టర్ కార్యాలయ ఆవరణయందు 600 మంది పేదవారికి అన్నదానము ఏర్పాటు చేయబడి, కరీంనగర్ బి.ఎ.యస్.డబ్లు. అధ్యక్షురాలు శ్రీమతినీరాఅరోరా ఆస్పత్రిలోని వారందరికి పండ్లు, పిల్లలకు బట్టలు పంచిపెట్టారు.

కృష్ణాజిల్లా

మొత్తము గ్రామస్థులు, పాఠశాల విద్యార్థులు బహిర్గతమైన ఊరేగింపు చేసి ప్రాథమిక పాఠశాలలో జండా వందనము జరిపారు. తరువాత పంచాయతీ కమేటీ కార్యాలయమునకు వచ్చి జండా యెగురవేశారు. ఆటల పోటీలలో గెలిచిన విద్యార్థులకు శ్రీ కరత్ రావు (సర్పంచ్) బహుమతి ప్రదానము జరిపారు. తరువాత గ్రామస్థులకు తేనీటివిందు చేయబడినది.

నాయినంపల్లి

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నాయినంపల్లి (కా॥ ఇబ్రాహిం పట్టణము) లో ఉదయము పాఠశాలవిద్యార్థులచే ప్రభాత ఫేరి జరుపబడెను. శ్రీ వి.లక్ష్మయ్య (ప్రధానోపాధ్యాయులు) ఝండావందనము గావించిరి. శ్రీ యం. బసవరాజు (సహాయోపాధ్యాయులు) స్వాతంత్ర్య దినోత్సవమును గురించి ఉపన్యసించిరి. శ్రీ కె. రాజమల్లయ్యగారు వందన సమర్పణగావించిరి. అల్పాహారవిందు, సాయంత్రము ఆటల పోటీలు జరిగాయి.

పింగల్లి

పింగల్లి గ్రామముయందు స్వాతంత్ర్య దినోత్సవము మహావైభవోపేతముగా జరుపబడినది. ప్రభాత్ ఫేరితో మొదలు అయినవాటి ఉత్సవము శ్రీ కె. ఆర్. గోవిందరెడ్డి సమితి అధ్యక్షులచే పశు చికిత్సాలయ భవనముపై జండావందనము జరుపబడినది. తరువాత అధికార మరియు అనధికార కార్యాలయముల భవనముల ముందు జండా వందనము జరిగినది. ప్రాంతీయ పాఠశాల ఆవరణయందు పబ్లిక్ మీటింగు జరుపబడినది. శ్రీయుతులు కె. ఆర్. గోవిందరెడ్డి, గోపాల్‌కిషన్ మరియు హన్మంతరావుఉపన్యాసములు ఇచ్చిరి సాయంత్రము సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించబడెను.

జి. పి. ఓ. భవనంపై ఓపెన్ ఏర్ థియేటర్

శ్రీ స్వామినాథన్ వెల్లడి

సికింద్రాబాదు, ఆగస్టు 18

స్వాతంత్ర్య దినోత్సవము నాడు సికింద్రాబాదు ఆర్. ఎం. ఎస్. కళా కేంద్రంవారి ఆధ్వర్యాన మహబూబు కాలేజి హైస్కూలు ఆడిటోరియంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలకు ఆంధ్రా పత్రికలు హైదరాబాదు పోస్టు మాస్టరు జనరలు శ్రీ ఎ. స్వామినాథన్ అధ్యక్షతవహించారు. ఆంధ్రా పత్రికలు పోస్టలు సర్కిల్ డైరెక్టరు శ్రీ ఎస్. కె. జనార్దన్, చీఫ్ ఫోర్ ఆఫీసర్ శ్రీ ఎస్. పి. నిగమ్, అడ్మినిస్ట్రేటివ్ సీనియర్ సూపరింటెండెంటు శ్రీ జి.వి. ప్రభు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఆలిండియా కేంద్రంలో నిర్మించబడుతున్న హైదరాబాదు జి.పి.ఓ. ఆర్. ఎం. ఎస్ భవనం పై అంతస్తు మీద ఓపెన్ ఎయిర్ థియేటరును కట్టించుటకు తగిన సన్నాహములు జరుగుచున్నవనీ కాలోపు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆ భవనముదే జరుపుకోవచ్చునని ఆశాభావాన్ని శ్రీస్వామినాథన్ వెల్లడించారు.

ఆర్. ఎం. ఎస్. కళా కేంద్రము సభ్యులు శ్రీ కొడాల గోపాలరావు రచించిన "ఎవర్నీ నమ్మకు" నాటికను, శ్రీ కృష్ణజాయశాల మందలి కొన్ని ఘట్టములను ప్రదర్శించారు.



హైదరాబాద్-ఎ

శుక్రవారం ఆగస్టు 20

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, 6-40 అం॥వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె॥వా, 7-15 లలిత సంగీతం: శ్రీ. శే మూ బాయ్ 7-20 గాంధీ మార్గము 7-45 సి. హెచ్. భీమశంకరరావు, కె. వి. ఎస్. రావు: 8-00 అం॥వా, 8-15 హిం॥వా, 8-30 సుగర్ల శివరాం 9-00 ఉద్దవ దౌత్యము (పోతన ఆంధ్ర మహాభాగవతమా ధారంగా)సంగీత రూపకం రచన: ఉషశ్రీ.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి 1.40 వాద్యసంగీతం 1-50 తె॥వా, 2-00 చిత్రసీమ 2-10 ఉ॥వా, 2-20 వి. జి ఓగ్: వయొలిన్ 2-30 హైదరాబాద్ బి వలె.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం 6-00పద్యపఠనం 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశము, 6-30 గ్రామీణ రేడియో గోష్ఠి 7-00 తె॥వా, 7-15 విశేషాలు, ధరలు, వాతావరణము 7-30 హైదరాబాద్ బి వలె 8-55 ట్రాఫిక్ ఫర్ టుడే 9 00 అం॥వా, 9-15 ఉ॥వా, 9-30 సాహిత్యనందిని చరిత్ర కెక్కని కవులు వసంగం నిడుదవోలు వెంకటరావు 9-45 సి. హెచ్. భీమశంకరరావు, కె. వి. ఎస్. రావు: 10-30 అం॥వా, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి. జనగణమన.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 2-10 గ్రామీణ కదంబ 2-30 రాగవీధి సంగీత రూపకం రచన: దేవులపల్లి వెంకట కృష్ణశాస్త్రి.

60.12 మీ. (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాద్ ఎ వలె, 7-00 తె॥వా, 7-15 హైదరాబాదు ఎ వలె, 7-30 జయభేరి రూపకం 7-45 ప్రకటనలు 8-55 హైదరాబాద్ ఎ వలె, 9-15 శాస్త్రీయ సంగీతం 9-30 హైదరాబాదు ఎ వలె. 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాదు-సి

245 9 మీ (1220 కిలోసై)

వివిధభారతి

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 అం॥వా, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి. 7-00 తె॥వా, 7-15 విరామ సంగీతం 7-20 గాంధీ మార్గం 7-45 ఎస్. సి. హెచ్, కృష్ణమాచార్యులు: వయొలిన్ 8-00 అం॥వా, 8-15హిం॥వా. 8-30హైదరాబాదువలె

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, లాలి శ్రీకృష్ణ రిక్వార్డులతో కూర్చిన రూపకం నభలేఖా చిత్రకారుడు శ్రీ సి. సంపత్కుమారాచార్యులతో పరిచయం 1-00 వనితావాణి వేణు రవం సంగీత రూపకం రచన: వి. శివరామరావు 1-40 హిం॥వా, 1-50 తె॥వా.

సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 5-35 హైదరాబాదు వలె 6-00 పద్యపఠనము, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశము, 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-00 తె॥వా, 7-30 జయభేరి 7-45 ఫిల్మ్ సంగీతం, 8-00 సాహిత్యనందిని 8-15 ఎస్. సి. హెచ్. కృష్ణమాచార్యులు: వయొలిన్ 8-55 ట్రాఫిక్ ఫర్ టుడే 9-00 అం॥వా, 9-15 సంగీత కచేరి 10-30 అం॥వా, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి జనగణమన.

కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు

ఫోన్ నెంబరు 42282

18-8-1965

కెల్లశొన్నలు	78-88
పచ్చశొన్నలు	65-68
పసుపు	102-180
కందులుపెద్దవి	90-94
చిన్నకందులు	80-82
పెసర్లు	80-86
మినుములు	68-78
శనగలు	135-140
ఉలవలు	65-66
కెల్లం	38-48
మాడె	81-81-50
మక్కశొన్నలు	58-54
మిరపకాయలు	160-220
చింతపండు	160-220
ఉల్లిగడ్డ	18-25
బన్సీగోధుమలు	125-135
కుసుమలు	80-84
నువ్వులు	150-180
ఆముదాలు	88-91
పత్తిగింజలు	60-61
ధనియాలు	200-210
తయిదలు	54-56

చత్తాబజారు ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘం

హైదరాబాద్, ఆగస్టు 18

హైదరాబాద్ చత్తాబజారు లక్కాడోకోట జాతీయ ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘమునకు కె. రామచంద్రారెడ్డి (11 ఎ క్లాసు), రజాక్ హుసేన్ (11 బి. క్లాసు) క్రమముగా ఉపాధ్యక్షుడుగా కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

లేవ వారం

అజంతా ఆర్ట్స్:

యాదే(

నిర్మాతం, దర్శకత్వం, నటన:

సునీల్ దత్

అశోక్-హైదరాబాద్

ఆటలు: 8-30, 6-30, 9-30

అదనపు ఆకర్షణ:

"ఫిల్మ్‌ఆర్టిస్టు ఫెస్టివల్ 1965"

అగ్రతారలంతా ఒకచోటసమావేశమై స్వయంగా తమగానం వినిపించిన ఈ అపూర్వ సన్నివేశాన్ని తొలిసారిగా చూసి ఆనందించండి

—విజయ రిలీజ్

నేటి రాత్రి

విజయశ్రీ పిక్చర్స్ సమర్పించు జాయ్ ఫిల్మ్స్ వారి:

భీమప్రతిజ్ఞ

(తెలుగు)

దర్శకత్వం: చంద్రకాంత్ పాటలు, మాటలు అనిశెట్టి

మనోహర్-సికింద్రాబాద్

ఆటలు: 2-45, 6-15, 9-30

—మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్

అంజలిలో

ఉ॥ 10-30కు ప్రత్యేక ఆట

గుడిగంటలు

(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, రేలంగి, జగ్గయ్య, రేట్లు: 40, 80 పైసలు, రు. 1-20, రు. 1-60.

నేడే ఆఖరి రోజు

మీనా చిత్రా ప్రెజెంట్స్:

బేఖబర్

(పయోజనులకు మాత్రమే)

తా: దారాసింగ్, పద్మాఖాన్, సైలేష్, అన్వర్, మధుమతి.

దర్శకత్వం: నానాభాయ్‌భట్

సంగీతం: యస్. మహిందర్

రాయల్-హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

6వ సంయుక్త వారం

జి. పి. సిప్పీ ఫిల్మ్స్:

మేరెసనమ్

(ఈస్టుమన్‌కలర్)

దర్శకత్వం: అమర్ కుమార్ సంగీతం: ఒ.పి.నయ్యర్

తా: ఆషాపారేఖ్, విశ్వజిత్, ప్రాణ్ రాజేంద్రనాథ్, దుమల్, అనిలదేవ్, నజీర్ హుసేన్, దేవ్‌కిషన్, ముమ్‌తాజ్.

లిబర్టీ ప్రకాష్

బషీర్‌బాగ్, హైదరాబాద్, మంగళ్ హాట్, హైదరాబాద్

నటరాజ్-సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-45

ఉ॥ 10-00 నుండి 1-00 గం॥ మరియు ఆటలసమయాలలో అడ్వాన్సు బుకింగ్

—శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్

పురజనుల కోర్కెపై నేడే 3-30కు విడుదల

ఒక వారం మాత్రమే

బి. ఆర్. ఫిల్మ్స్: నయాదౌర్

అజంతా-సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

9 వ సోలోవారం



దీపక్ మహల్-హైదరాబాద్

రోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30

రు. 50/- బహుమతి

ప్రక్క ఫొటోలోగల దామోదర్ రెడ్డి వయస్సు 15 సం. ఇతను సుమారు నెలరోజుల క్రితం ఇంటినుండి వెళ్ళిపోయినాడు కావున ఎవరైన ఇతనిజాడ తెల్పిన లేక దిగువ అడ్రసుకు తెచ్చి అప్పగించే యెడల పై బహుమతి ఇవ్వగలను.

ఇట్లు

రాం రెడ్డి

చేకులబోడ, P. O. అంగడిరాయ్‌చూర్

తా॥ కొడంగల్

జిల్లా మహబూబ్‌నగర్

ఇండియన్ ఏర్‌లైన్స్ కార్పొరేషన్ బేగంపేట్

మోటార్ వాహనముల అమ్మకం

(1) ఫవర్ లెట్ స్టేషన్ వాగన్, 1946 మోడల్, ఎపివై 2013 (2) ఫోర్డ్ పిక్ అప్, 1943 మోడల్ ఎపిటి 8692 (3) స్టడ్ బేకర్ విశాప్ జాన్ 1949 మోడల్ ఎపివై 948 (4) స్టాండర్డు వ్యాన్‌గార్డు కార్, 1951 మోడల్ ఎమ్‌వై ఎ 7506 (5) ఆస్టిన్ స్యాసింజర్ కోచ్, 1952 మోడల్ ఎపిఫీ 1246 బాగా నడుస్తున్న స్థితిలోవున్నట్టి పై వాటి అమ్మకమునకు సీల్డు టెండర్లు 6-9-1965 సా॥ 8-00 గంటలలోపున మాకు అందునట్లుగా కోరబడుచున్నవి. టెండర్ ఫారములు మాఅసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ బేగంపేటనుండి రు. 2/- చెల్లించి (వాపసు యివ్వబడవు) పొందవచ్చును. వాహనములుమా ఆవరణలో తనిఖీ చేసుకోవచ్చును.

ఇతర వివరములకు స్టోర్స్ అండ్ పర్చయిస్ ఆఫీసర్ కార్యాలయము ఇండియన్ ఏర్‌లైన్స్ కార్పొరేషన్, హైదరాబాద్-11తో సంప్రదించవలెను.

12వ మహత్తరమైన (సోలో) వారం:

జగపతి పిక్చర్స్

అంతస్తులు

దర్శకత్వం: వి. మధుసూదనరావు... నిర్మాత: వి. రాజేంద్రప్రసాద్

బసంత్-హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

—వాణి రిలీజ్

8వ జయప్రదమైన సంయుక్త వారం

పద్మనాభం సమర్పించు రేఖా అండ్ మురళీ ఆర్ట్స్:

దేవత (తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, సావిత్రి, పద్మశ్రీ వాగయ్య, నిర్మల, పద్మనాభం, గీతాంజలి, మాస్టర్ మురళి (యూనిస్ ది డాగ్), వంగర.

సాగర్ హైదరాబాద్ — అంజలి సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30

—వాణి రిలీజ్

19వ వారం

బడి దేర్ భయ్ నందలాలా తేరి రాహ తకే బ్రిజ్ బాలా
బాల్ గోపాల్ ఎక్ ఎక్ నే పూఛేం కహాం హై మురళీవాలా రే?
బడి దేర్ భయ్.....

వారు మీనన్:

ఖాన్ దాన్ (ఈస్టుమన్ కలర్)

దర్శకత్వం: ఎ. భీమ్ సింగ్ సంగీతం: రవి

తా॥ సునీల్ దత్, మాలాన్, ప్రాణ్, లలితాపవార్, ముంతాజ్, ఓంప్రకాష్.

జమ్‌ఖండ్ మహల్ ఎక్‌కుండిమన్డు, హైదరాబాద్ — శాయిటాకీస్ లోలారం

ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30

రేపే మ॥ 12-30 కు గొప్ప విడుదల

రామలక్ష్మణులవంటి ప్రేమ వాత్సల్యముగల ఇద్దరు సోదరుల ఆత్మగాథ

గంగా చిత్రా సమర్పించు:

చాంద్ ఔర్ సూరజ్

తా॥ ఆలోక్ కుమార్, ధర్మేంద్ర, నిరూపరాయ్, తనూజ, ధుమల్, సజ్జన్, అనిత్ సేన్, జాసిబిస్కా, మధుమతి, తరుణ్ బోస్.

నిర్మాత, దర్శకుడు: దులాల్ గుహ — సంగీతం: సలీల్ చౌదరి

రాయల్ హైదరాబాదు — మినర్వా సికింద్రాబాదు

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

అప్సర - బౌరంగాబాదు

శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

6 వ సంయుక్త వారం

అద్భుతమైన దృశ్యాలు, మరపురాని పలుపు సొగసులు, అపురూపమైన హాస్యం, కనివినియెరుగని మాయాఛాయాగ్రహణం, మధుర సంగీతంతో అందించబడిన కమనీయ మహనీయ మహాభారత గాథ.

రాజలక్ష్మి ప్రొడక్షన్స్:

వీరాభిమన్యు

నిర్మాత: సుందర్ లాల్ నహతా-దూండి — దర్శకత్వం: వి. మధుసూదనరావు

సంగీతం: కె. వి. మహాదేవన్

తా॥ ఎన్. టి. రామారావు, శోభన్ బాబు, జానకి, జి. వరలక్ష్మి, పద్మనాభం, గీతాంజలి, ఎస్. వరలక్ష్మి.

ప్రభాత్-హైదరాబాద్ కమల్-హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 5-45, 9-30

ప్యారడైజ్-సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-45

అన్ని థియేటర్ల లో ఆటల సమయాల్లో అడ్వాన్సు బుకింగ్

మరియు రాజరాజేశ్వరి- వరంగల్ రమేశ్-నిజామాబాద్

Edited Printed and published by N. Narothm Reddy M. A. for the Golkonda Publications Golkonda Printing Press Hyderabad (D.A.)

"ఏ" డివిజను క్రికెట్ లీగ్

జయసింహా 102 నాటౌట్

హైదరాబాద్, ఆగస్టు 18

'ఏ' డివిజను క్రికెట్ లీగ్ సందర్భంగా ఇక్కడ మొన్న జరిగిన వాకమ్యాచ్‌లో మారేడుపల్లి క్రికెట్ క్లబ్ జట్టు ఆర్. ఆర్. సి. క్లబ్బు జట్టును ఓడించింది. విజేతల జట్టులోని ఎం. ఎల్. జయసింహా నాటౌట్ కాకుండా 102 పరుగులు చేశాడు. కృపాల్ సింగ్ కూడా నాటౌటు కాకుండా 69 పరుగులు చేశాడు. అంతేకాక ఆయన రెండు వికెట్లుకూడా తీసుకున్నాడు. ఎం. సి. సి. మూడు వికెట్ల నష్టానికి 198 పరుగులు చేసింది. అంతకితం ఆర్. ఆర్. సి. 194 పరుగులు చేయగలిగింది. ఈ జట్టులో నిసిరుద్దీన్ 75 పరుగులు చేశాడు.

మిగిలిన పోటీ వివరాలు ఈవిధంగా వున్నాయి:-

జీం ఖానా మైదానములో యెమిరాజ్ క్రికెట్ క్లబ్, హెచ్. యు. సి. సి. జట్లకు మధ్య జరిగిన మ్యాచ్‌లో మొదట పేర్కొన్న జట్టు విజయము పొందింది. విజేతలు 45 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 240 పరుగులు చేశారు. పరాజితులు 190 పరుగులు మాత్రము చేయగలిగారు.

నిజాం కళాశాల మైదానములో జరిగిన మ్యాచ్‌లో స్థానిక జట్టును గగన్ మహల్ క్రికెట్ క్లబ్ జట్టు ఓడించింది. స్కోరు: జి. ఎం. సి. సి, 193 పరుగులు, నిజాంకళాశాల 188 పరుగులు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ మైదానంలో జరిగినమ్యాచ్‌లో స్థానిక జట్టు వి. సి. జి. జట్టును ఓడించింది. ఉస్మానియా 8 వికెట్లకు 108 పరుగులు చేసి 5 పరుగుల ఆధిక్యముతో వి. సి. జి. పై విజయం పొందింది.

ఫతేమైదాన్‌లో ఆర్. టి. ఆర్. సి; దక్కన్ బ్లూస్ జట్లకు మధ్య జరిగిన మ్యాచ్‌లో తరువాత పేర్కొన్న జట్టు గెలిచింది. వీరు ఆరు వికెట్లకు 122 పరుగులు చేశారు. 121 పరుగులకే ఆర్. టి. ఆర్. సి ఇన్నింగ్స్ ముగిసింది.

హమీద్ నాకౌట్ బాల్

నారాయణగూడ వై. ఎం. సి. ఏ ఆవరణలో జరిగిన హమీద్ నాకౌట్ బాల్ సెమీఫయినల్ మ్యాచ్‌లో ఇ. ఎం. ఇ. కేంద్రం జట్టు లాలాగూడా వర్క్‌షాప్స్ జట్టును ఓడించింది. స్కోరు: 99-76. విజేతల జట్టులో ఇండియా నెం. 1 ఆటగాడు సరబ్‌జిత్ సింగ్ పాల్గొన్నాడు. ఆయనఒక్కడే 80 పాయింట్ల సాధించాడు, వర్క్‌షాప్స్ జట్టులోఆడిన రాష్ట్రఆటగాడు వహీద్ పాషా 25 పాయింట్లు తెచ్చాడు. ఆట సగంలో స్కోరు 48 - 42 వుంది.

మెర్డెక టోర్నమెంటు

టాస్‌లో ఇండియా గెలుపు

కౌలాలంపూర్, ఆగస్టు 18

మెర్డెక ఫుట్‌బాల్ టోర్నమెంటు ఎనిమిదవ వార్షిక పోటీల సందర్భంగా ఇండియా జపాన్ జట్లకు మధ్య ఇక్కడ మొన్న జరిగిన ప్రాథమిక రౌండు మ్యాచ్ "డా" అయింది. రెండు జట్లు చెరి వొక గోల్ చేశాయి. కాగా టాస్ వేయగా విజయలక్ష్మి మనజట్టును వరించింది. జపాన్‌కు లభించినగోల్ పూర్వార్థంలో వచ్చింది. ఆట ముగియడానికి అయిదు నిమిషాలు ముందుగా మాలిక్ ద్వారా భారతజట్టుకు గోల్ లభించింది. దీనితోరెండు జట్లు సమఉజ్జీ కావడంవలన మరో పది నిమిషాల పాటు ఆటను కొనసాగించారు. అయినప్పటికీ ఫలితం తేలకపోవడము వలన టోర్నమెంటు నిబంధనల ప్రకారము టాస్ వేశారు. టాస్‌లో ఇండియా గెలుపొందినట్లు ప్రకటించబడగానే స్టేడియంలో ఆసీనులైవున్న సుమారు 5,000 మంది ప్రేక్షకులు పెద్దపెట్టున హర్ష ధ్వానాలుచేశారు. భారతజట్టులో ముస్తఫా, ఘోష్, సిద్దా, ఫాంథో, జర్నైల్ సింగ్, ముఖర్జీ, యూసుఫ్ ఖాన్, తెవర్రీ, జానకిరామ్‌లు పాల్గొన్నారు.

పశ్చిమ భారత చేబిల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్పు

నాసిక్ ఆగస్టు 18

ప్రసిద్ధ భారత చేబిల్ టెన్నిస్ ఆటగాడు ఫరూఖ్ భోదాయ్‌జీ(బొంబాయి) ఇక్కడ జరిగిన పశ్చిమభారత చేబిల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్పు పురుషుల సింగల్స్ ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొంది ఈ సంవత్సరం అయిదవ ఛాంపియన్ షిపును సాధించాడు ఆయన జి. రంగనాయకులు (మద్రాసును 14-21, 21-12, 21-19 21-17 స్కోరుతో ఓడించాడు. కాలుర ఛాంపియన్ షిపును హైదరాబాదు ఆటగాడు ఖాజీఅలీ గెలుచుకొన్నాడు. నగరానికే చెందిన పొకర్ హయాత్‌పై ఆయన గెలుపొందాడు స్కోరు 21-17, 21-17. 21-19.

మిగిలిన ఫైనల్స్ పోటీ ఫలితాలు ఈ విధంగా వున్నాయి:-

మహిళల సింగల్స్:- మీనా పరాండేకి వి. చర్లెకర్‌ను 21-15,21-9 22-20 స్కోరుతో ఓడించింది.

మిక్స్‌డ్ డబుల్స్:- ఎఫ్ ఆర్, ఖాదాయ్‌జీ మీనా పరాండేలు డి.పి, సంపత్ జాయ్‌పెరీ రాలను ఓడించారు స్కోరు 21-16 21-7. పురుషుల డబుల్స్:- ఎఫ్ ఆర్. భోదాయ్‌జీ ఆర్.ఆర్, కాపర్‌లు ఆర్.ఆర్ ఛాచడ్ ఎం. ఎం. మర్చెంట్‌లను ఓడించారు, స్కోరు 21-9 21-16

అలిందిపై ఆంధ్రగెలుపు

మద్రాసు, ఆగస్టు 18

ఇక్కడ నిన్న జరిగిన మద్రాసు ఫుట్‌బాల్ సంఘం షీల్డు టోర్నమెంటు క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఆంధ్రఫుట్‌బాల్ సంఘం లేవన్ జట్టు సుందరకు చెందిన అలిండి జట్టును 1-0 స్కోరుతో ఓడించి సెమీఫైనల్ మ్యాచులో స్థానిక సీనియర్ డివిజనులీగు ఛాంపియన్లయిన ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ జట్టును ఎదుర్కొనడానికి అర్హత సంపాదించుకున్నది. ఆంధ్ర అలిండ్ జట్టుకు మధ్య మొదలు జరిగిన మ్యాచు డ్రా అయింది. ఇప్పుడు ఆంధ్రకు విజయాన్ని దేకూర్చిన గోల్‌ను ఇక్‌పైడి లెప్పు పరమేశ్వర్ పూర్వార్థంలో 20వ నిమిషంలో సాధించాడు.

శ్రీ పి. వి. జి. రాజుకు స్వస్థత

హైదరాబాదు, ఆగస్టు 18

ప్రస్తుతం బిటన్‌లో విశ్రాంతి చికిత్స పొందుతున్న ఆంధ్రప్రదేశ్ విద్యా మంత్రి శ్రీ పి. వి. జి. రాజు క్రమంగా కోలుకుంటున్నారనీ త్వరలో తిరిగి రాగలదని తెలుస్తున్నది.

శ్రీ పి. వి. జి. రాజు ఎవరి సాయం లేకుండానే ఇప్పుడు నడువగలుగుతున్నారు. తానే కలుపుకొని భోజనం చేస్తున్నారు. స్వయంగా దుస్తులు ధరించగలుగుతున్నారు. స్వదస్తూరితో సన్నిహితులకాయన ఈ మధ్య ఉత్తరాలు వ్రాసినట్లు కూడా తెలుస్తున్నది.

తిరుపతికొండల మీదికి తీగెరైలు మార్గం సర్వే ప్రారంభం

శాసన సభలో ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు, ఆగస్టు 18

దిగువ తిరుపతి నుండి తిరుమల కొండల మీదికి విద్యుచ్ఛక్తి ద్వారా తీగె ఆధారంగా నడిచే ఒక తీగెరైలు మార్గం వేసేవిషయమై ఇప్పుడు సర్వే జరుగుతున్నదనీ సర్వే పూర్తికాగానే అంచనాలు తయారుచేయబడి మెండర్లు పిలువబడుతాయనీ నేడు శాసన సభ ప్రశ్నోత్తరాల సమయములో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు. తిరుపతి వెలువల వివిధ ప్రదేశాలలో దేవస్థానం స్థిరాస్తులున్నట్లు పేర్కొంటూ ఆయన 30 అంశాల జాబితాను నేడు శాసనసభలో ప్రతిపాదించారు హిమాయత్ నగర్‌లోని కాలాశ్ భవన్‌వద్ద రాష్ట్రదేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయ భవన నిర్మాణ ప్రతిపాదన విరమించబడినట్లు కూడా ఆయన తెప్పారు. తిరుమలదేవస్థానం నిధులు సహకార బ్యాంకుల్లో డిపాజిట్ చేయబడలేదని ముఖ్యమంత్రి మరో ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు.

జంటనగరాలలో నిరుద్యోగ తీవ్రతను తొలగించడానికి ప్రభుత్వం 64-65లో నాలుగు పథకాలు 65-66 లో మరో పథకాన్ని ప్రారంభించిందనీ పాఠశాలల్లో ఉపయోగించే భాగాలకు గ్లోబుల నిర్మాణానికి ఒక పథకం ఇంకా ప్రారంభించాల్సి ఉందనీ రాష్ట్రపరిశ్రమలు ఆర్థిక శాఖ మంత్రి డా॥ చెన్నారెడ్డి తెలియజేశారు. ఈ పథకాల క్రింద మొత్తం 288 మందిపని చేస్తున్నట్లుకూడా ఆయనవెల్లడించారు

మెట్రికు పద్ధతివల్ల ఖర్చు

కొలతలు మానికలు మున్నగునవన్నీ మెట్రిక్ పద్ధతి ప్రకారం అమలు పరుస్తున్నందున ఈ పర్యాటుకయి 63-64 సంవత్సరాంతానికి రాష్ట్ర ప్రభుత్వానికి 37.26 లక్షలు వ్యయ మయినట్లు మరో ప్రశ్నకు డా॥ చెన్నారెడ్డి జవాబిచ్చారు.

హిందీలో ఆంధ్రసాహిత్య గ్రంథాలు

హిందీభాషలో ఆంధ్రసాహిత్యాన్ని గురించి శ్రీయుతులు అయాచితుల హనుమచ్ఛాస్త్రి, కాళోజీ రెడ్డి, వేమూరి రాధాకృష్ణమూర్తి, రామమూర్తి రేణు అరుగ్రంథాలు వ్రాశారనీ వారికి జవహరుకులివ్వ బడ్డాయనీ రాష్ట్ర సాంస్కృతిక శాఖా మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు నేడొక ప్రశ్నకు జవాబిస్తూ తెలిపారు.

నీరా నల్లమందు

హైదరాబాదులో సికింద్రాబాదులో సంచార శకటాల ద్వారా నీరా 12 ప్రదేశాలలో అమ్మించడానికి అనుమతులు యివ్వబడ్డాయనీ శాని ప్రస్తుతం హైదరాబాదులో 6, సికింద్రాబాదులో 4 కేంద్రాలందే ఈ అమ్మకం సాగుతున్నదనీ ఎక్సయిజు మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు తెలిపారు. 1964-65లో 2028 మందికి నల్లమందు పర్మిట్లు యివ్వబడ్డాయనీ 1963-64 లో అత్యధిక సంఖ్య పర్మిట్లు- 606 పర్మిట్లు తూర్పుగోదావరి జిల్లాలోను 1964-65లో 695 పర్మిట్లు హైదరాబాదులోను యివ్వబడ్డాయని కూడా ఆయన వివరించారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, కర్నూలు జిల్లాలలో నల్లమందు తినేవారెవరూ లేరని ఆ జిల్లాలలో పర్మిటు అసలే యివ్వబడడము తెలుస్తున్నదన్నారు.

ప్రభుత్వంపై రిటు దరఖాస్తులు

శాసనసభలో న్యాయశాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మరో ప్రశ్నకు నేడు జవాబిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 1964-65లో ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో 1619 రిటు దరఖాస్తులు దాఖలయినాయనీ 284 దరఖాస్తులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా, 587 అనుకూలముగా పరిష్కారమయ్యాయనీ మరో 1048 రిట్లు మిగిలి వున్నాయనీ తెలిపారు.

ధర్మాదాయ, మతాదాయ సంస్థల బిల్లు సెలెక్టు కమిటీకి నివేదన

ప్రభుత్వ ప్రతిపాదనకు శాసనమండలి ఆమోదం

హైదరాబాదు, ఆగస్టు 18

ధర్మదాయ, హిందూ దేవాదాయ సంస్థల బిల్లును సంయుక్త సెలెక్టు కమిటీకి పంపాలని శాసనమండలిలో నిన్న న్యాయశాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రతిపాదించిన తీర్మానం అంగీకరించబడింది.

ఈ బిల్లుపై ప్రసంగిస్తూ న్యాయశాఖ మంత్రి, ఈ బిల్లు తయారీకి కృషి చేసిన విషయాన్ని సచివాలికి తెలిపారు.

ఎన్నికలలో ఓడినవారిని కమిటీలలో నియమించటం, రాజకీయ పునర్వ్యవస్థీకరణగా దెప్పటం తప్పన్నారు. సంస్కృత విద్యకు ప్రోత్సాహం లభించటం లేదన్నారు.

బిల్లుపై ప్రసంగిస్తూ, కమ్యూనిస్టు సభ్యులు ఎ. నరశింహన్, దేవాలయ భూములకు కౌలుదారీ చట్టాన్ని వర్తింపచేయాలన్నారు. స్వతంత్ర సభ్యులు శ్రీ డి. యస్. సుబ్రహ్మణ్యం దేవాదాయాలను ఇతర కార్యాలకు వాడటం మంచిది కాదంటే, దేవాలయ ఖర్చులకుపోగా మిగిలిన సొమ్మును ఇతర కార్యక్రమాలకు వాడట ఉచితమని శ్రీ గోవిందరాజులు అన్నారు. జైన, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన సంస్కృత గ్రంథాలను తెలుగులోకి అనువదించాలని కాంగ్రెసు సభ్యులు శ్రీ కోటయ్య సూచించారు.

నిర్బంధించబడిన కమ్యూనిస్టులు

దేశ రక్షణ నిబంధనల క్రింద 30-12-64 నుండి 15-6-65 వ తేదీ లోపల 186 మంది అతివాద కమ్యూనిస్టులను నిర్బంధించారని, శ్రీ రామకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, ముఖ్యమంత్రి నిన్న శాసనమండలిలో వెల్లడించారు. ఈ చట్టంక్రింద నిర్బంధించబడినవారంతా 618 వరకూ వుంటారన్నారు. నిర్బంధంలోవున్న వారి కుటుంబాలకు, వారు సంపాదిస్తున్న ఆదాయాన్నిబట్టి అలౌన్సులు ఇస్తున్నామన్నారు. నిర్బంధితులలలో 70 మందికి చెందిన కుటుంబాలకు 50 నుండి పందరూపాయల వరకూ ఎలౌన్సులుగా ఇస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. 49 మంది డిటెన్యూల దరఖాస్తులు తోసివుచ్చబడినాయన్నారు.

మంత్రుల వ్యక్తిగత సిబ్బంది

మంత్రుల వ్యక్తిగత సిబ్బంది నిధులను నిర్వచిస్తూ ఎట్టి నిబంధనలూ లేవని, శ్రీ కూర్మాచార్యులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రికి ఒక ప్రైవేటు సెక్రటరీ నలుగురు పర్సనల్ సెక్రటరీలు ఉన్నారని, వ్యవసాయ మంత్రికి ముగ్గురు పర్సనల్ అసిస్టెంట్సు వున్నారని మిగిలిన మంత్రులకు ఒక ప్రైవేటు సెక్రటరీ, ఇద్దరు పర్సనల్ అసిస్టెంట్సు వున్నారని ముఖ్యమంత్రి వివరించారు.

తణుకు దేవాలయాలు: ధర్మకర్త నియామకం

తణుకులోని శ్రీ కేశవస్వామి, శ్రీ మహాలక్ష్మి దేవాలయాలకు, ఒకరినే ధర్మకర్తగా నియమించారని, ఈ నియామకానికి దరఖాస్తులు కోరుతూ ప్రకటన జరుగలేదని ముఖ్యమంత్రి, శ్రీ సుబ్బారావు చౌదరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెప్పారు. సంస్థ శ్రేయస్సు దృష్ట్యా దరఖాస్తులు కోరుతూ ప్రకటన జరుగలేదన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, దేవాలయ భూములను వేలంవేయటం ద్వారా కౌలుకివ్వటం జరుగుతున్నదని ముఖ్యమంత్రి చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా, ధర్మకర్తల మద్దతుతో కౌలుదార్లు ఈ భూములో చెరకు పండించడంపై విచారణ జరుగుతున్నదని వివరించారు.

శ్రీశైల దేవస్థాన ఆదాయపు జమా ఖర్చులు

శ్రీ కూర్మాచార్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, శ్రీ శ్రీశైల దేవస్థానమునకు చెందిన ఇరవై రెండు లక్షల రూపాయల ఖర్చు పద్దులకు అడిటువారు అభ్యంతరం తెలిపారని, ఈ అభ్యంతరం 1830 వ ఫసలీమండి అలాగే వస్తున్నదని, శాని తరువాత పదిలక్షల ఖర్చులను వారు ఆమోదించారని ముఖ్యమంత్రి చెప్పారు.

గత అక్టోబర్ వరకు వున్న దక్షిణ నియ్యం జోన్‌ను పునరుద్ధరించాలని కేంద్ర ఆహార సలహాసంఘము అభిప్రాయపడిందని శ్రీ మహ్మదీ కోయా ఇంకా ఇతరులకు సమాధానమిస్తూ ఆహార మంత్రి అన్నారు.

దక్షిణ ప్రాంతం నియ్యం జోన్

తిరిగి ఏర్పాటుకు పరిస్థితులు అనుకూలంగాలేవని లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 18

దక్షిణ ప్రాంతం నియ్యం జోన్ పద్ధతిని మళ్ళీ ప్రారంభించడానికి పరిస్థితులు ప్రస్తుతం అనుకూలంగా లేవని నిన్న లోకసభలో ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం లిఖిత పూర్వకమైనసమాధానమిస్తూతెప్పారు.

కేంద్రంలో ఫిర్యాదులు వినడానికి ప్రత్యేక యంత్రాంగం

లోకసభలో శ్రీ కె.యల్. హాథీ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 18

కేంద్రంలో ప్రజల ఫిర్యాదులనువిని పరిష్కరించేందుకు కావలసిన యంత్రాంగము స్వరూపంపై పార్లమెంటు సభ్యులతో కూడుకున్న సలహా కమిటి పరిశీలిస్తున్నది. ఈసలహాకమిటికి దేశీయ వ్యవహారాల స్టేట్ మంత్రి చైర్మన్‌గా వున్నారు.

పరిపాలనా ట్రిబ్యునల్స్‌ను విస్తరించి-సంస్కరించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామని నేడు లోకసభలో డా॥ యల్. యన్. పంగనికి దేశీయ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ కె.యల్. హాథీ తెప్పారు.

హైద్రాబాద్ లోని ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీకి కావలెను

1. అసిస్టెంట్ వర్క్స్ మేనేజర్: ఆదేపదవులలో 7 సంవత్సరముల ప్రయోగాత్మకమైన కనిసానుభవంతో సాంకేతిక విద్యాయోగ్యతలు కలిగి యుండవలెను. కారంటి స్లైయిమ్స్, వర్కింగ్, డీసెల్ లేదా పెట్రోల్ మరియు రెండు స్ట్రోక్ వాహనములు నిర్వహణలో మంచి అనుభవం కలిగి యుండవలెను.

2. మెషినిస్ట్: సర్టిఫికేట్ పార్టుమెంట్‌లో లేత్, మిల్లింగ్, రిజేరింగ్, బోరింగ్, వాల్వ్‌సీట్ రికండిషనింగ్ మరియు ఫేసింగ్ ఇతర సంబంధించిన మిషనరీని నిర్వహించగలిగి యుండవలెను. ఇంగ్లీషులో చదువుట, వ్రాయుట బేసిక్ భాషాజ్ఞానంవుండవలెను. బ్లూప్రింట్స్, మైక్రోమేటర్స్, వెర్నియర్స్, ఇతర ప్రిసిషన్ పరికరముల చదవకలిగియుండవలెను. పదయిన ఆటోమొబైల్ మిషన్‌షాప్‌లో 8-10 సంవత్సరముల ప్రయోగాత్మకానుభవం వుండాలి.

3. బ్లాక్‌స్మిత్స్ & వెల్డర్స్: అబ్రెట్ రిపేర్స్, వెల్‌ఫిల్లింగ్, ఆర్క్ రిమూవింగ్, రాడియేటర్ సోల్డరింగ్ ఓవర్‌హాలింగ్ నిర్వహణలో అనుభవం పదయిన ఆటోమొబైల్ షాప్‌లో పైపెడ్‌కింద సంబంధించిన అన్ని రిపేర్లయొక్క తప్పనిసరిగా ప్రయోగాత్మకమైన అనుభవం అవసరం.

పై పదవులన్నిటికి యోగ్యతలు అనుభవంబట్టి వేతనంగలదు. అనుభవం, అర్హత వున్నట్టివారికి మంచి వేతన ప్రారంభంగలదు, మరియు మామూలు సౌకర్యములు అనగా సెలవు, ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుటీ, మొదలగునవి నిబంధనల ప్రకారం గలవు.

వయఃపరిమితి- 55 సంవత్సరములు:-

అభ్యర్థుల స్వంతఖర్చుపై హైద్రాబాద్‌లో ఇంటర్‌వ్యూ గలదు.

దరఖాస్తులు 10-9-1965 లోపు పంపవలెను.

ఎడ్వర్డ్ యిజర్స్

పోస్టుబాక్స్ నెం; 127.

సికింద్రాబాద్-3.

(saba)

సరిహద్దు రాష్ట్రాలలో అక్రమ పాకిస్తానీ ప్రవేశకులు

ఒక్క అస్సాంలోనేలక్షా 26 వేలమంది

న్యూఢిల్లీ, ఆగస్టు 18

ఈ సంవత్సరం జూన్ తొమ్మిదవ తేదీ అస్సాంలోకి అక్రమంగా ప్రవేశించిన పాకిస్తానీల సంఖ్యలక్ష 26 వేలు, త్రిపురాలోకి వచ్చిన పాకిస్తానీల సంఖ్య 2వేలు, రాజస్థాన్ లో ప్రవేశించినవారి సంఖ్య 156 మంది. పశ్చిమ బెంగాల్ లోకి ఎందరు చొచ్చుకువచ్చారో స్థిరముగా తెలియ రాలేదు.

ఫిబ్రవరి నుండి మే నెల వరకూ 7299 మంది అక్రమ పాకిస్తానీ ప్రవేశకుల్ని భారత ప్రభుత్వం బహిష్కరించి పంపించి వేసింది.

నేడీ సమాచారాన్ని లోకసభలో హోంమంత్రి శ్రీ నందా తెలియజరిచారు

రేపే సా॥ 3-00 గం॥ గొప్ప ప్రారంభం

చక్రధర ఫిల్మ్స్:

తుపాకి పిల్ల

(తెలుగు)

తా॥ మనోహర్, రామ్‌దాస్, మోహన్, ఇందిరాదేవి.

దర్శకత్వం: జి. విశ్వనాథం — సంగీతం: పెండ్యాల శ్రీనివాసరావు

రహత్ హైదరాబాద్ రీగల్ హైదరాబాద్

—విజయ ఫిల్మ్స్.

16 వ సంయుక్త వారం

గౌరి ప్రొడక్షన్స్:

ఆకాశరామన్న

తా॥ శాంతారావు, రాజశ్రీ, రాజనాల, ఎల్. విజయలక్ష్మి, మీనాకుమారి.

రాహత్ ముషీరాబాద్ సెలెక్టు లోలారం

8 ఆటలు: 2-00, 6-00, 9-30.

మరియు

కృష్ణ టాకీస్ - సూర్యాపేట వెంకటలక్ష్మి- ఖమ్మంమెట్ ప్రభాత్ - నిజామాబాద్

రేపటినుండి: జగత్- హైదరాబాద్

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్

నేడే సా॥ 2-30 నుండి విడుదల



నిర్మాత: సుందర్ లాల్ నహతా-దూండి

తా॥ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, రాజబాబు, రమణారెడ్డి, గుమ్మడి, రేలంగి, గిరిజ, ఇ. వి. సరోజాదేవి.

అలంకార్-సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

రేపే సా॥ 3-30కు గొప్ప ప్రారంభం

కావ్యమైన సంగీత, నృత్యములతో నిండిన అత్యద్భుత సాహసోపేత గాథా చిత్రం.

ఎమ్. జి. ఎ. ఫిల్మ్స్:

పహాడీ నాగిన్

తా॥ అజాద్, ఇందిర, బి.ఎమ్.వ్యాస్, హబీబ్, బాబురాజ్, కొత్త నటుడు మోన, బిర్జు.

దర్శకత్వం: ఎస్. అజీమ్ — సంగీతం: ఎ ఖయ్యాం

మనోహర్-సికింద్రాబాద్

-జగత్ పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి

రీగల్-హైదరాబాద్

ఆటలు: 3-00, 6-30, 9-30